నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు 8


## గో మరణాలపై అసత్య ప్రచారం: ఎమ్మెల్యే జనార్ధన్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిటిడి గో మరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అదో నల్లరాయి, దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వేంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని ధ్వజమెత్తారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ తితిదే ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారి ఆందోళన వ్యక్తం చేశారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

**ఆర్థిక లోటులోనూ ప్రభుత్వ పథకాలు అమలు**

**ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.340 కోట్లతో స్వయం ఉపాధి రుణాలు**

**పి-4తోనే రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సాధ్యం**

**పాకల ఎస్సీ కాలనీలో రూ. 12 లక్షల విలువైన రెండు ఆర్వో ప్లాంట్లను ప్రారంభించిన మంత్రి స్వామి, మారిటైం ఛైర్మన్ దామచర్ల సత్య**




సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని, పి4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని పాకల ఎస్సీ కాలనీలో రూ. 12 లక్షల విలువైన రెండు ఆర్వో ప్లాంట్లను ఏపీ మ్యారిటైం బోర్డ్ ఛైర్మన్ దామచర్ల సత్యతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడింది టిడిపినే. కూటమి ప్రభుత్వం వచ్చిన 10 నెలల్లోనే ఎస్సీ కాలనీల్లో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్ల నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.341 కోట్లతో రాష్ట్రంలో 20,692 మంది రుణాలు ఇవ్వబోతున్నాం. వైసీపీ పాలనలో జగన్ ఎస్సీ కార్పొరేషన్ ని నిర్వీర్యం చేశారు. గత 5 ఏళ్లలో కనీసం ఒక్కరికి కూడా ఒక లక్ష రూపాయల రుణం ఇచ్చిన

**మిగతా 3లో**



## శాస్త్రోక్తంగా శ్రీ హరిహర క్షేత్రం మహాపూర్ణాహుతి, మహా కుంభాభిషేకం



పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు

వార్షికోత్సవ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్

నయనమనోహరం నగరోత్సవంలో భక్త జనసందోహం

## ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల సత్తా

**94.7 శాతం ఉత్తీర్ణతపై మంత్రి స్వామి అభినందనలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన గురుకుల విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలా వీరాంజనేయ స్వామి అభినందనలు తెలిపారు. శనివారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో గురుకుల పాఠశాలల విద్యార్థులు 94.7 శాతం ఉత్తీర్ణత సాధించారు. తూర్పునాయుడుపాలెం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ ఈ ఉత్తీర్ణత సాధనలో భాగస్వాములైన గురుకుల సంస్థ ఉన్నతాధికారులకు, ఉపాధ్యాయులకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. గతం కంటే మెరుగైన ఫలితాలు వచ్చాయని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గురు కులాలు, వసతిగృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిసిలో 986 మార్కులు సాధించిన నెల్లూరు జిల్లా కోడూరు విద్యార్థిని వి.ప్రియాంక, బైపిసిలో 986 మార్కులు సాధించిన కృష్ణాజిల్లా ఈడ్పుగల్లు విద్యార్థిని ఎన్.ఇందు, గూడూరు విద్యార్థిని డి.భావనను అభినందించారు.




## అభివృద్ధి పేరుతో సాగు భూములు కట్టబెట్టడం తగదు

**ఎన్ని ఉద్యోగాలు లభించాయో శ్వేతపత్రం విడుదల చేయాలి**

**మీడియాతో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అభివృద్ధి పేరుతో లక్షలాది ఎకరాల వ్యవసాయ భూములు కార్పొరేట్లకు స్వాదీనపరచిన వైనంపై రాష్ట్ర ప్రభుత్వం నిగ్గుతేల్చాలని, ఈ 25 ఏళ్ల కాలంలో ఎన్ని పరిశ్రమలు స్థాపించారు? ఎంతమంది ఉద్యోగాలు పొందారు? స్థానికులు ఎంతమందికి ఉద్యోగాలు దక్కాయో ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా పార్టీ ప్లీనంలో పాల్గొనేందుకు ఒంగోలు వచ్చిన ఆయన సుందరయ్య భవనం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 25 ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వాలు పంటల పండే భూములను రైతుల నుంచి బలవంతంగా లాగేసుకొని 'పారిశ్రామిక అభివృద్ధి 'పేరుతో సుమారు 1.48 లక్షల ఎకరాలు కార్పోరేట్ కంపెనీలకు అప్పనంగా బదలాయించినట్లు ఆరోపించారు.'సెజ్' ల పేరుతో, 'పారిశ్రామక కారిడార్ 'పేరుతో 'ఏపీఐఐసీ 'రైతుల నుంచి స్వాధీనం చేసుకున్న భూముల్లో గత 25 ఏళ్లుగా ఎన్ని విదేశీ కంపెనీలు వచ్చాయో?ఎన్ని పరిశ్రమలు స్థాపించారు?ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు? ఆ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల

**మిగతా 3లో**




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామానికి చెందిన రహిమున్నిసా, సబ్రీన్,చిన్నవరికూటిపాలెం గ్రామానికి చెందిన సుశీల,పెదపులివర్రు గ్రామానికి చెందిన శిరీష,గొరిగపూడి గ్రామానికి చెందిన రాజేష్,సరస్వతి,భట్టిప్రోలు గ్రామానికి చెందిన,రాచూరు గ్రామానికి చెందిన సుకన్య ప్రైవేట్ వైద్యశాలల్లో అనారోగ్యంతో చికిత్స చేఇంచు కున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో రహిమున్నిస కు రూ 1,00,741 లు,షేక్ సబ్రీన్ కు రూ 41,857 లు,చెరుకూరి సుశీల కు రూ 66,931లు,గుండాల శిరీష కు 30,028 లు, కంచర్ల రాజేష్ కు రూ 55,785లు, కటకం సరస్వతి కి రూ 37,378లు,బదురుల్లా బేగ్ కు రూ 30,786లు,సుకన్య కు రూ 20,000లు. మొత్తం రూ 3,83,506 లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో అందచేసిన మాజీ మంత్రి,శాసనసభ్యులు ఆనంద బాబు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో రాయన ప్రసాద్ రావు,వేజెండ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేవీస్కే కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 94 శాతం ఉత్తీర్ణత










భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని కెవిస్కే కళాశాల విద్యార్థి ని లు ద్వితీయ సంవత్సరంలో 94 శాతం,ప్రథమ ఇంట ర్ లో 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కే.సురేష్ కుమార్ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యా చరిత్రలో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా తమ కళాశాల విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.ప్రథమ సంవత్సరం 196 మంది పరీక్షలు వ్రాయగా 174 మంది ఉత్తీర్ణులైనట్లు, ద్వితీయ ఇంటర్ పరీక్షలకు 182 మంది హాజరు కాగా 171 మంది బాలికలు ఉత్తీర్ణులు అయినట్టు ఆయన తెలిపారు. ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకు కొక్కిలిగడ్డ కుసుమ 967,కొల్లూరు కవిత 951, కే చంద్ర లీల 959 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరం 470 మార్కులకు గాను వి చంద్రిక 437,పి సంధ్య 405,మార్కులు టి రత్నశ్రీ 405 మార్కులు సాధించినట్లు సురేష్ కుమార్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ కె సురేష్ కుమార్ ప్రిన్సిపాల్ ఎం లక్ష్మి సునీత తదితర అధ్యాపకులు, బాలికలకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## నాటుసారా నిర్మూలనకు అవగాహన ర్యాలీ




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఒంగోలు బాపట్ల సంయుక్త అసిస్టెంట్ కమిషనర్ కే విజయ, ఏ జనార్దన్ రావు అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిన్టెంట్, ఎన్ఫోర్స్మెంట్ ఒంగోలు, బి వెంకటేశ్వర్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిన్టెంట్ బాపట్ల వారి ఆధ్వర్యంలో శనివారం బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బాపట్ల మండలం బేతపూడి గ్రామంలో నాటు సారాయి గురించి గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పాలపర్తి గీతిక, సబ్ ఇన్స్పెక్టర్లు దేవరకొండ.ప్రభుదాస్, ఎస్.మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకుల పూజ



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధ పణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో చైత్ర పూర్ణిమ హస్తా నక్షత్రం శనివారం సందర్భంగా స్వామివారికి లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకా లు సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం అలంకరణ తదుపరి వేద పండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయి ద్యములతో ఆలయ ప్రదక్షిణ చేశారు. వినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి వారికి జీవధ్వజ ఉష్ణవాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ తదనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు, అర్చకులు లక్ష తమలపాకుల పూజ కార్యక్రమము నిర్వహించారు. తదనంతరం స్వామివారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా చిలకలూరిపేటకు చెందిన సమ్మెట సుజాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితులు, అర్చకులు ఉభయదాతలను భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## నైపుణ్యాభివృద్ధికి ఒకేషనల్ విద్యా కోర్సులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఒకేషనల్ విద్యార్థులు సమగ్ర శిక్ష ఐటి ట్రేడ్లలో భాగంగా ఈనెల మూడవ తేదీ నుండి పది రోజులపాటు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంలో పాల్గొంటు న్నట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎం మోహన్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం లో భాగంగా కనగాల లోని సచివాలయం,పోస్ట్ ఆఫీస్,మీసేవ సెంటర్,మరియు భట్టిప్రోలు లోని మీసేవ సెంటర్, సచివాల యం, ఐలవరం గ్రామంలోని సచివాల యాలలో నిర్వహిస్తున్నా రని తెలి పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు డిజిటల్ వర్క్ సర్వీసెస్ పని తీరుపై ప్రత్యేక అవగాహన, డేటా ఎంట్రీ, డిజిటల్ పేమెంట్స్, ఆన్లైన్ వర్క్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వ డం జరుగుతు ందని తెలి పారు.ఈ ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంలో పదవ తరగతి విద్యార్థులు పాల్గొని అవగా హన పొందుతు న్నారన్నారు. సమాజంలో ప్రస్తుతం జరు గుతున్న సాంకేతిక అభివృ ద్ధిపై అవగాహన కలిగించేం దుకు ఈ కార్యక్రమం దోహ దపడుతుందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఐటీ ఒకేషనల్ ఉపాధ్యాయురాలు పి. తిరుమలదేవి ఈ కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## 91 శాతం ఉత్తీర్ణత సాధించిన రామకృష్ణ విద్యార్థులు


G.Keerthi 963/1000


M.Hadassa 899/1000


SK. Asif Hussain 886/1000


B.Mamatha 879/1000

నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగ పూడి రామకృష్ణ స్మారక కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియెట్ ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ ద్వితీయ సం వత్సరం విద్యార్థులు 91శాతం ఉత్తీర్ణత సాధిం చారని, ఎంపీసీ విభాగంలో జి. కీర్తి 963 మార్కులు, బైపీసీ విభాగంలో ఎం. హదస్సా 899 మార్కులు, సీఈసీ విభాగంలో కె. అనూ హ్య 758 మార్కులు సాధించారన్నారు. అలాగే ప్రథమ సంవత్సర విద్యార్థులు 77శాతం ఉత్తీర్ణత సాధించగా, సైన్స్ విభాగంలో వై. ఉమాదేవి 430 మార్కులు, ఆర్ట్స్ విభాగంలో టి. శాంతి 411 మార్కులు పొందారన్నారు. 12 మంది విద్యార్థులు 800 పైగాను, మరో 15 మంది విద్యార్థులు 700 పైగా మార్కులు సాధిం చారన్నారు. మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం తరపున సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణలు అభినందనలు తెలిపారు.

## బ్రిడ్జి నిర్మాణం ప్రజలకు ఎంతో ఉపయోగం



కర్లపాలెం, మేజర్ న్యూస్.బ్రిడ్జి నిర్మాణం ప్రజలకు ఎంతో ఉపయో గమని నిర్మాణానికి కృషి చేసిన శాసనసభ్యులు నరేంద్రవర్మరాజు, పార్లమెంట్ సభ్యులు కృష్ణప్రసాద్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేరలి గ్రామ ప్రముఖులు, నిజామాబాద్ నేత్రవైద్య నిపుణులు పేరలి బాలకృష్ణమూర్తి అన్నారు. కర్లపాలెం మండలం పేరలి ,కప్పలవారిపాలెం గ్రామం నల్లమడ డ్రైన్ పై బ్రిడ్జి నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరణ అనంతరం బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే కర్లపాలెం, నగరం,నిజాంపట్నం మండల ప్రజలు జిల్లా కేంద్రం బాపట్ల వెళ్లేందుకు తక్కువ సమయం పడుతుంద న్నారు.కాలువకు అటువైపు పది గ్రామాలు ,ఇటువైపు పది గ్రామాల ప్రజల మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయన్నారు.గత ప్రభుత్వాలు హయాంలో బ్రిడ్జి నిర్మాణం కు ప్రయత్నాలు జరిగిన నిర్మాణం కాలేదన్నారు.ఈ కార్యక్రమంలో పేరలి, కప్పలవారిపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ధర్మరక్షణకు కృషి చేయాలి



నగరం, మేజర్‌న్యూస్: హిందూ ధర్మం సనాతనమైనం దున ప్రతి ఒక్కరూ దైవభక్తితోపాటు దేశభక్తి, ధర్మంపై అవగాహన కలిగి ధర్మరక్షణకు కృషి చేయాలని జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన నగరంలోని శ్రీ రామాలయంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్సంగంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పద్యాల రామకోటేశ్వరరావు, ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనార్ధనస్వామి రథోత్సవం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ భూనీళా సమేత జనార్ధనస్వామి దేవాలయ వార్షిక వేడు కలలో భాగంగా కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈరోజు కర్లపాలెం జనార్ధనరావు, శ్యాం ప్రసాద్,వెంకట హనుమంతరావు, లక్ష్మీ నరసింహారావు, శ్రీనివాసరావు, రాఘవనారాయణ, పార్థసారథి దంపతులు రథోత్సవ పూజలు నిర్వహించారు. కె.వి.యన్. డి.ప్రసాద్ జ్ఞాపకార్థం వారి ధర్మపత్నీ లక్ష్మీకమల రథంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వామి బృందావనం శ్రీనివాసాచార్యులు, పరిమి దత్తాత్రేయ శర్మ ,వరదరాజులు,శ్రీమన్నారాయణ, వేదాంతం శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి మందిరంలో పౌర్ణమి పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం సత్యసాయిబాబా మందిరంలో చైత్ర పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహిం చారు. భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిం చారు. కర్లపాలెం గణపవరం రోడ్డులోని సత్యసాయి బాబా మందిరంలో చైత్ర పౌర్ణమి సందర్భంగా ఆలయ పూజారి పరిమి శిమన్నారాయన ఆధ్వర్యంలో సత్యసాయిబాబా కు పంచామృత అభిషేకాలు, విశేష పూజలు, భక్తులకు నారా యణ సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎస్వీ కిశోర్ ,తుమ్మల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# నిర్విరామంగా రంగభూమి కళాకారుల సాంస్కృతిక నాటకోత్సవాలు

## 'ఘట్టమనేని కృష్ణ సినీజీవిత శతకరత్న వరాలు' పుస్తకం ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతి నెల రెండవ శనివారం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల 94వ నెల ఏప్రిల్ కార్యక్రమాలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ఘనంగా జరిగాయి. ముందుగా నటరాజ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జి.యో. రచించిన ఘట్టమనేని కృష్ణ సినీ జీవిత శతక రత్న వరాలు అనేటువంటి పుస్తకాన్ని ఆవిష్కరణను జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ అత్తోటి కిరణ్ కుమార్‌చే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం అధ్యక్షులు బేతంశెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ కోశాధికారి ధేనువకొండ సుబ్బయ్య, వాకా సంజీవరెడ్డి జాలాది మోహన్, కేవీ రంగారావు రిమ్స్ బాబురావు, గొల్లపూడి బాబు రావు, ఎద్దు శశి కాంతు భూషణ్, చిడితోటి సుధీర్ బాబు, పల్లెపాటి పేరయ్య, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్, ఐనంపూడి నరసింహ రావు, పొన్నూరి శ్రీనివాసులు, బంతికట్ల నాగేశ్వర రెడ్డి, గొర్రెపాటి శ్రీను, మున్నంగి రాజ కుమారి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అబ్దుల్లా ఖాదర్, బృందం కృష్ణ సినిమా పాటల కచేరి జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులు గారంగభూమి సభ్యులు వ్యవహరించారు.

## తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర: మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: తప్పుడు ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టాలన్నదే వైసిపి కుట్రని, అందులో భాగంగానే వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ గోశాలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. శనివారం ఒంగోలు తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ టీటీడీ గోశాలపై భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు అర్థరహితం, నిరాధారం. ఎక్కడో చనిపోయిన గోవుల ఫోటో చూపి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైసీపీకి తప్పుడు ప్రచారం చేయడం కొత్త కాదు, గతంలో పింక్ డైమండ్‌పై తప్పుడు ప్రచారం చేశారు, అధికారంలో ఉన్న గత ఐదేళ్లు ఏం తేల్చలేకపోయారు. తాను నాస్తికుడినని చెప్పుకున్న భూమన కరుణాకర్ రెడ్డి తన కుమార్తె వివాహం క్రిస్టియన్ పద్ధతిలో జరిపించారు. ఇక ఆయనకు వెంకటేశ్వరస్వామి మీద ఏమి విశ్వాసం ఉన్నట్టు అని ప్రశ్నించారు. గోశాలలో 2,668 ఆవులకు జియో టాకింగ్ చేసి బర్త్ అండ్ డెత్ రిజిస్టర్ పగడ్బందీగా నిర్వహిస్తున్నాం. టీటీడీ పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, వైసీపీ నేతలు ఇకనైనా అసత్య ప్రచారం మానుకోవాలని మంత్రి హితవు పలికారు.

## పేస్‌లో కృత్రిమ మేధపై అవగాహన సదస్సు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎఐయంయల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానంలో ఉన్న ముఖ్య అంశాలు, వాటి అప్లికేషన్లపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు వర్చ్యువల్ పద్ధతిలో నగారో అనే ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ లో టెస్ట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న చిట్టిబోయిన శివకుమార్ హాజరయ్యారు. ఇతను కృత్రిమ మేధలో ఉన్న టెస్టింగ్ కాన్సెప్ట్స్, వాటిని ప్రస్తుతం ఏ రంగాల్లో ఉపయోగిస్తున్నారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల స్థాయి నుండి కొత్త ఆవిష్కరణలపై దృష్టి సాధిస్తే ప్రాంగణ నియామకాలలో త్వరగా ఉద్యోగాలు సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్మెంట్ కళ్యాణ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివికే మూర్తి, ఎ.ఐ.యంయల్ విభాగాధిపతి షేక్ హీనా కౌసర్, ప్రోగ్రాం కో కోఆర్డినేటర్ వై. అరుణ, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## గో మరణాలపై భూమన తప్పుడు ప్రచారం తగదు



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతినేలా టిటిడి గోమరణాలపై టీటీడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేయడం తగదని పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, టీడీపి నాయకులు ఖండించారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. టిటిడి గోశాలలో గోవుల సంరక్షణకు జియో ట్యాగింగ్ తోపాటు వందలాది మంది సిబ్బంది పర్యవేక్షిస్తుంటారని అన్నారు. గోశాలలో 100 గోవులు చనిపోయాయంటూ కరుణాకరరెడ్డి చేసిన ఆరోపణలు అవాస్తవమన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అలజడి సృష్టించేందుకు ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టిటిడి పై రోజుకో తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు .టీటీడి చైర్మన్ గా కరుణాకర్ రెడ్డి పనిచేసిన కాలంలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. టీటీడి ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవరిస్తున్న వారిపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీడీపి పట్టణ యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, నాయకులు ఐవి నారాయణ, సీహెచ్ తిరుపాలు, రోషన్ సంధాని, కె.సురేష్, బారా ఇమామ్, కె.శ్రీను, రిజ్వాన్, బుల్లా బాలబాబు, వాజిదా, పార్వతి, తులసి, దొరసాని, నారాయణమ్మ తదితరులు ఉన్నారు.




## తితిదేపై భూమన వ్యాఖ్యలు అహేతుకం: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత భూమన కరుణాకర్ రెడ్డి చేసి వ్యాఖ్యలు హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ టీటీడీలో గోవుల మృతిపై భూమన చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అహేతుకమని, ప్రజలను దారితప్పించేలా ఉన్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం టీటీడీ పాలకమండలి నేతృత్వంలో తిరుమలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కానీ గత వైసిపి ప్రభుత్వంలో తిరుమల ప్రతిష్ట దిగజార్చారని, భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో నెయ్యిని కూడా కల్తీ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నాయబ్ రసూల్, మహర్షి శీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గో మరణాలపై అసత్య ప్రచారం: నూకసాని బాలాజీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం గోమరణాలపై అసత్య ప్రచారం తగదని, భూమన కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ టూరిజం పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీ పేర్కొన్నారు. శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమన్నారు. గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను 5 కొండలుగా మార్చి కుట్ర చేసింది, టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చే చర్యలకు పాల్పడినది కరుణాకర్ రెడ్డి కాదా అంటూ మండిపడ్డారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు కరుణాకర్ రెడ్డిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## ఎస్సీల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి** పాపాన పోలేదు. ఎస్సీ విద్యార్థుల కోసం నాడు చంద్రబాబు నాయుడు అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని తీసుకొస్తే జగన్ దాని రద్దుచేసి ఎస్సీ విద్యార్థులకు ద్రోహం చేశారు. జగన్ రద్దు చేసిన అంబేద్కర్ విదేశీ విద్యను మళ్లీ పున ప్రారంభిస్తాం. చర్మకారులు, డప్పు కళాకారులకు పింఛన్లు ఇచ్చిన ఘనత టిడిపిదే. డ్వాక్రా మహిళల సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. డ్వాక్రా చంద్రబాబు నాయుడు మానస పుత్రిక. పి - 4 రాష్ట్రంలో తోనే పేదరిక నిర్మూలన సాధ్యం. పేదలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వంతోపాటు ధనవంతులు సహకరించాలని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కోరారు.

# అభివృద్ధి పేరుతో సాగు భూములు కట్టబెట్టడం తగదు

**మొదటి పేజీ తరువాయి** పేరుతో సేకరించిన భూముల్లో కనీసం 20 శాతం కూడా పరిశ్రమలు స్థాపించలేదని,45 వేల ఎకరాలకు పైగా ఖాళీగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎప్పుడో పాతిక ముప్పై సంవత్సరాలకు జరగనున్న అభివృద్ధి గురించి గొప్పలు ప్రచారం చేసుకోవడం మానేసి తక్షణం అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని హితవు పలికారు. వేలకోట్లు రాయితీ పొందుతూ, వేలాది ఎకరాలు అప్పనంగా పొందిన కార్పొరేట్ కంపెనీల సంపదపై, ఆస్తులపై పన్నులు వసూలు చేసి అభివృద్ధికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీల 'సిఎస్‌ఆర్' నిధి రెండు శాతం ఖర్చు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి సాధించవచ్చని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు కార్యదర్శి వర్గ సభ్యులు



పూనాటి ఆంజనేయులు, జివి కొండారెడ్డి పాల్గొన్నారు.

### మార్క్సిస్టు యోధులు మాకినేనికి ఘన నివాళి

మార్క్సిస్టు యోధులు సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు మాకినేని బసవపున్నయ్య 33వ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ నేతలు ఘన నివాళు లు అర్పించారు. శనివారం నాడు పార్టీ జిల్లా ప్లీనంనకు హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు ఒంగోలు సుందరయ్య భవనంలో బసవపున్నయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జివి కొండారెడ్డి, సయ్యద్ హనీఫ్, కంకణాల ఆంజనేయులు, పార్టీ నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు వై సిద్దయ్య, జాలా అంజయ్య, పెంట్యాల హనుమంతరావు,జిల్లా కమిటీ సభ్యులు ఎం రమేష్, వి బాలకోటయ్య, బి రఘురామ్, జుజ్జూరి జయంతి బాబు, ఎంరమేష్,బంకా సుబ్బారావు, టీ రంగారావు, కెజి మస్తాన్, ఊసా వెంకటేశ్వర్లు, రఫీ, కంకణాల రమాదేవి, పెంట్యాల కల్పన, ఉబ్బా ఆదిలక్ష్మి, ఊసా రాజ్యలక్ష్మి, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థినికి మంత్రి డోలా అభినందనలు


టంగుటూరు, మేజర్‌న్యూస్: జాతీయస్థాయి ఐఎన్ఎస్‌టిఓ మ్యాథమెటిక్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సింగరాయకొండ మూలగుంటపాడు శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కి చెందిన 7వ తరగతి విద్యార్థిని సంకటి వైష్ణవిని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా శనివారం తూర్పునాయుడు పాలెం లోని క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థిని అభినందించారు. ఇలాంటి విజయాలు కొనసాగిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు.

## స్టేట్ టాపర్‌గా యశ్వంత్ నాయక్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలం లోని బురుజుపల్లె తండాకు చెందిన బుక్కే యశ్వంత్ నాయక్ ఇంటర్మీడి యట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో అద్వితీయమైన ప్రతిభను కనపరచి స్టేట్ టాపర్‌గా నిలిచారు. విజయవాడలోని శ్రీ చైతన్య ఐఐటి- జేఈఈ అకాడమీ (రామన్ భవన్)లో యశ్వంత్ ఇంటర్మీడియట్ చదువుతున్నారు. ఎం.పి.సిలో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. యశ్వంత్ తండ్రి బుక్కే కృష్ణ నాయక్ కొమరోలు మండలం గుంతపల్లి ఎం.పి.పి పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ విద్యుత్ ఘాతంతో మృతి చెందారు. తల్లి మంగమ్మ గిద్దలూరు బాలికల ఉన్నత పాఠశాలలో ఆఫీసు సభార్డినట్టుగా పనిచేస్తున్నారు. గిద్దలూరు ప్రాంతానికి చెందిన యశ్వంత్ స్టేట్ టాపర్‌గా ప్రతిభను చాటడంతో అభినందనలు వ్యక్తం అవుతున్నాయి.

## పోలేరమ్మ తిరునాళ్లకు ఏర్పాట్లు ముమ్మరం



వెలిగండ్ల,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలిగం డ్లలో పాలేటి ఒడ్డున వెలసిన పోలేరమ్మ తిరునాళ్ల నేటి నుం చి మంగళవారం వరకు జరుగుతుందని గ్రామ కమిటీ తెలిపారు. 12 శనివారం బియ్యం కొలుపు, 13 ఆదివారం సాగుబడి, 14 సోమవారం పొంగళ్ళు, కుంకుమ బండ్లు ఊరే గింపు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఆదివారం రాత్రి వివిధ సాంస్కృతిక జరుగుతాయని గ్రామ కమిటీ తెలిపారు.

## ప్రత్యేక పూజల్లో నామన




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని రథం బజార్ సెంటర్లో శ్రీరామనవమి నవరాత్రులలో భాగంగా శ్రీ రామనవమి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహిం చిన ప్రత్యేక పూజలో, శ్రీరామ్ బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, శ్రీరామనవమి ఉత్సవ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు భవన్నారాయణ, బాపట్ల జ్ఞాన సత్య ప్రతాప్, నటరాజన్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఈర్ల గంగమ్మ గుడిలో మంత్రి గొట్టిపాటి ప్రత్యేక పూజలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామ పరిధిలోని శనివారం ఈర్ల గంగమ్మ తిరునాళ్ళ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాగు నీటి సంఘాల కమిటీ సభ్యులతో మాట్లాడిన దిశానిర్దేశం చేశారు. ఎండాకాలం పూర్తి అయ్యే లోపు కాలువ పూడికతీత, మరమ్మత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయం సీజన్ నాటికి పంట కాలువలు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి. గుండ్లకమ్మ చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పాటు రైతాంగాన్ని కాపాడుకుంటామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దోపిడీ కోసమే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లను విరగొట్టారు.గుండ్లకమ్మ నుంచి వైసీపీ





నేతలు కోట్లాది రూపాయిల ఇసుక దోపిడీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరమత్తుల కోసం నిధులు కేటాయించింది. గుండ్లకమ్మ ప్రాజెక్టులో 3 టీఎంసీల నీటిని నిల్వ చేసి 20 లక్షల చేపపిల్లలను వదిలాం. జలాశయం మీద ఆధారపడి జీవించే వారికి జీవనోపాధి కల్పిస్తున్నామని అన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటాం: గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: రైతులు కోసం రైతులు అభ్యున్నతికి పాటు పడేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని శనివారం ఎర్రఓబనపల్లిలోని బీర తోట రైతులను, చందలూరు గ్రామంలోని బొప్పాయి పంట రైతులను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ అనుకోని ఈదురు గాలులు, వర్షాల కారణంగా గత రెండు రోజులు క్రితం గాలివానకు దర్శి నియోజకవర్గంలో బొప్పాయి, బీర, పొగాకు, మిర్చి, పంటలకు అపార నష్టం సంభవించడం బాధాకర మన్నారు. ఈ సందర్భంగా రైతులతో పంట నష్టాలపై వివరాలను తెలుసుకున్నారు. వ్యవసాయ అధికారులకు వెంటనే పంట నష్టాలు అంచనాలు వేసి జిల్లా కలెక్టర్ కి ప్రభుత్వానికి నివేదిక పంపాలని ఆమె కోరారు. గాలివా నకు నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకు నేందుకు ప్రయత్నిస్తానని డాక్టర్ లక్ష్మీ హామీ ఇచ్చారు. జరిగిన నష్టం అంచనాలపై అధికారుల నుండి నివేదికలు అందుకొని సంబంధిత ఫోటోలతో వ్యవసాయ శాఖా మంత్రి అచ్చం నాయుడుని కూడా కలిసి రైతుల న్యాయం జరిగేందుకు కృషి చేస్తానన్నారు. పంట బీమా అమలయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రబనపల్లి, చందలూరు గ్రామ రైతులు, మండల నాయకులు సానే సుబ్బయ్య, చిన్నా, విసి రెడ్డి జనసేన నాయకులు పుప్పాల పాపారావు, టిడిపి జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: ఎమ్మెల్యే

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరూ సుభిక్షంగా ఉండాలి అన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. పిట్టలవానిపాలెం మండలం అల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య రథోత్సవం సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని రథం లాగి భక్తులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని కోరినట్లు తెలిపారు. రథోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ అల్లూరు తెలుగుదేశం గ్రామ పార్టీ నాయకులు నిజాంపట్నం నాగ రాజు, రవి తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాగిత ప్రశాంత్‌కు ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారం



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రముఖ తెలుగు దినపత్రిక బాపట్ల జిల్లా బ్యూరో కాగిత ప్రశాంత్ రాజుకు విశ్లేషణాత్మక జర్నలిజం విభాగంలో ఉత్తమ జర్నలిస్టుగా ఉగాది పురస్కారం అందుకున్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన తెలుగు జర్నలిస్టుల ఉగాది పురస్కారాల్లో ప్రశాంత్ రాజుకు విశ్లేషణాత్మక జర్నలిజం విభాగంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాని న్యాయమూర్తి ఎన్.వి రమణ చేతుల మీదుగా మెమొంటో ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రశాంత్ కు అభినందనలు తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ రంగంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో 100 మంది ఉత్తమ జర్నలిస్టులను ఎంపిక చేయగా వీరిలో ప్రశాంత్ రాజు ఉండటం గర్వకారణం అని పలువురు అభిప్రాయపడ్డారు. సన్మానించిన వారిలో ప్రముఖ సినీ నిర్మాత ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల అచ్యుతరావు, తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, అబ్ స్టా దర్బార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు నిజాం బాబా తదితరులు ఉన్నారు.

# టిటిడి గో మరణాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలి



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని చీరాల సమస్త దేవతలతో సమానంగా భావించే గోమాతలపై భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారం చేస్తూ టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయే అంటూ చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని.. గత ఐదేళ్ల గణాంకాలు చూస్తే ఆవులు వృద్ధాప్యం డెలివరీ సమయాల్లో వ్యాధులతో నెలకు సగటున పది ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయన్నారు. గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం వ్యాధులు వంటి కారణాలతో 40 మృత్యువాత పడ్డాయని టిటిడి యాజమాన్యం తెలియజేసిందిని చెప్పారు. అయితే ప్రెస్ మీట్‌లో చనిపోయినట్టు చూపించిన ఆవుల ఫోటోలు తిరుమలలో వి కాదు ఎక్కడివో వాటిని అడ్డుపెట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం కరుణాకర్ రెడ్డి చేస్తున్నారని చెప్పారు. స్వయంగా కరుణాకర్ రెడ్డినాస్తికుడని ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా అని వెంకటేశ్వర స్వామి దేముంది ఓ నల్ల రాయి దాన్ని పెకలించేస్తానంటూ గతంలో ప్రకటించలేదా అని ప్రశ్నించారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టినందుకు టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేసినందుకు కరుణాకర్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిలని డిమాండ్ చేశారు.

# మంగమ్మ తిరునాళ్లలో ఎడ్ల పందేలు ప్రారంభం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీలో గల మంగమ్మ పల్లి గ్రామంలో వెలసిన శ్రీమంగమ్మ తల్లీ గరటయ్య స్వామి వారి తిరునాళ్ళ మహోత్సవం శనివారం వైభవంగా ప్రారంభించడం జరిగింది. సందర్భంగా మొదటి రోజు రాష్ట్ర స్థాయి ఎడ్ల పందెలను హనుమంతునిపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి జండా ఊపి ఎడ్ల పందాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలా పురాతనంగా జరుగుతున్న శ్రీ మంగమ్మ తల్లీ గరటయ్య స్వాముల వారి తిరునాళ్ల మహోత్సవం మూడు రోజులపాటు వైభవంగా జరుగుతున్నదని ఈ తిరునాళ్ల మహోత్సవానికి ప్రకాశం గుంటూరు విజయవాడ నెల్లూరు జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారి మొక్కులు తీర్చుకోవట జరుగుతుంది. ప్రతిరోజు నిత్య అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు పర్యవేక్షణలో తిరునాళ్ల జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎస్ఐ కె.మాధవరావు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.





# వైభవంగా 'రామతీర్థం' తిరునాళ్ల

- లక్షల ఖర్చుతో పోటాపోటీగా సినీనటి, టీవీ యాంకర్లతో సాంస్కృతిక కార్యక్రమాలు
- 20 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు
- ఆకట్టుకున్న ఆరు విద్యుత్ ప్రభలు
- కిటకిటలాడిన అన్నదాన సత్రాలు
- భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు

చీమకుర్తి,మేజర్‌న్యూస్: రామతీర్థం (గంగమ్మ జాతర) తిరుణాల అంగరంగ వైభవంగా జరిగింది. రామతీర్థం భక్త జనసంద్రంగా మారింది. రాష్ట్రంలోనే పేరు పొందిన తిరుణాలలో రామతీర్థం తిరునాళ్ల ఒకటి కావటం. తిరునాళ్లకు భారీగా భక్తుల హాజరై గంగమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పక్కనే ఉన్న మోక్ష రామలింగేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం నుంచి రామతీర్థం భక్తులతో పోటెత్తింది. వేలాది మంది భక్తులు రామతీర్థం తిరునాళ్లకు రావడంతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.రజనీ కుమారి, సహాయకులు చక్రవర్తి దగ్గర ఉండి పర్య వేక్షించారు.

**20 ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**

రామతీర్థం తిరునాళ్లకు భక్తులు భారీగా హాజరుకావడంతో రామతీర్థం నిధిలోకి ఒంగోలు, పొదిలి డిపోల నుండి 20 ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపారు. ఒంగోలు డిపో నుంచి 15ఆర్టీసీ ప్రత్యేక బస్సులను, పొదిలి డిపో నుంచి 5 ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపినట్లు ఆయా డిపోల మేనేజర్లు శ్రీనివాసరావు, శంకర్‌లు తెలిపారు. తిరునాళ్లకు భారీగా భక్తులు రావటంతో అన్ని సామాజికవర్గాల సత్రాల వద్ద భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**ఆలయాలకు విద్యుత్ దీపాలంకరణలు**

రామతీర్థం తిరునాళ్ల సందర్భంగా మోక్ష రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి సూర్య గ్రానైట్స్ అధినేతలు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలంకరణలు, ప్రసాద వినియోగం, ఉచిత మంచినీటి సౌకర్యాలు కల్పించారు, గంగమ్మ తల్లి ఆలయానికి వాసవి గ్రానైట్స్ అధినేతలు సిద్ద కుటుంబీకులు ప్రత్యేక దీపాలంకరణ ఏర్పాటు చేశారు. భక్తుల దాహార్తి తీర్చేందుకు దాతలు మంచినీటి సౌకర్యాన్ని, మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది..

**తిరునాళ్లకు 6 విద్యుత్ ప్రభలు**

రామతీర్థం తిరునాళ్లకు 6విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. విద్యుత్ ప్రభల వెలుగులో రామతీర్థం దేదీప్యమానంగా వెలిగిపోయింది. చీమకుర్తి నుండి 3 విద్యుత్ ప్రభలు, టీడీపీ, వైసిపి, జనసేన పార్టీల నుండి ఒక్కొక్కటి, కంభంపాడు, రాజుపాలెం, బూ దవాడ గ్రామాల నుండి టీడీపీ పార్టీ తరపున ఒక్కొక్క విద్యుత్‌ప్రభలను ఏర్పాటు చేయదం జరిగింది. ఈసారి విద్యుత్ ప్రభలపై లక్షల రూపాయల ఖర్చుతో ఫోటో పోటీగా సినీనటి, టీవీ యాంకర్‌లతో అన్ని ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

**భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు**

రామతీర్థం తిరునాళ్లకు వేలాదిమంది భక్తులు రావడంతో ఒంగోలు డిఎస్పి ఆర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జయ ఆగ్రో ఏజెన్సీని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్



పంగులూరు, మేజర్ న్యూస్: కశ్యాపురం గ్రామ వాస్తవ్యులు ఉప్పుటూరి బంగారు బాబు,రామాంజనేయులు నూతనంగా రేణింగవరం లో ఏర్పాటు చేసిన జయ ఆగ్రో ఏజెన్సీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి గొట్టిపాటి రిబ్బన్ కత్తిరించి ఆగ్రో ఏజెన్సీని ప్రారంభించారు. ఈ ఆగ్రో ఏజెన్సీ ద్వారా రైతులు అవసరమైన ఎరువులు విత్తనాలు లభ్యమవుతాయని, రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. వ్యాపారం మంచిగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించాలి.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, బో రెడ్డి ఓబుల్ రెడ్డి, అమర్తపూడి చిన్న, గరిమిడి జగన్మోహన్రావు, స్థానిక తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందులకు స్వాగతం పలికిన తెదేపా యువ నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: అమెరికా పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని శనివారం స్వదేశానికి ఇచ్చేసిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారా యణరెడ్డిని టీడీపీమండల యువ నాయకులు కట్ట బ్రహ్మారెడ్డి, తలమల్ల వెం కటరావులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థులు ప్రభంజనం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఒంగోలులోని ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పరిశీలిస్తే...సెనిగా ఇందు 465/470, మల్లెపూల శరణ్య 459/470, షేక్ కాసీర్‌వలి 453/470, చిత్తలూరి తరుణ్ 451/470, నగరికంటి అనంత వెంకట తరుణ్ 451/470, జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు వెరిచర్ల నిహారిక 433/440, షేక్ జబీరియా 418/440. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో స్టేట్ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు రాయవరపు వెంకట నాగ గోధా లక్ష్మీదేవి 989/1000, మద్దిపాటి మేఘన 987/1000, పావురాయల మంజుఅజిత శ్రీ 987/1000, సన్నిబోయిన హేమలత 984/1000, కనుమూరి ప్రవల్లిక 985/100. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో స్టేట్ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు శంకరమంచి నాగ వైష్ణవి 984/1000, పత్రే సుస్మితరాణి 982/1000. జూనియర్‌ఇంటర్ ఎంపిసి విభాగంలో 450కి పైగా మార్కులు సాధించారు. విద్యార్థులు 38 సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 950కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 32 ఈ కార్యక్రమంలో మా విద్యాసంస్థల డీన్ పి.సురేష్, ప్రిన్సిపాల్ టి.మురళికృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.




# ఇంటర్ ఫలితాల్లో శ్రీ సరస్వతి విద్యార్థుల ప్రతిభ

### ఉత్తమమార్కులు సాధించిన విద్యార్థులకు యాజమాన్యం అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇంటర్ ఫలితాలలో శ్రీసరస్వతి విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనాన్ని సృష్టించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులు గాను 466 మార్కులు 9 మంది విద్యార్థులు సాధించగా, 465 మార్కులను 25 మంది విద్యార్థులు, 464 మార్కులను 32 మంది విద్యార్థులు, 460 పైగా మార్కులను 219 మంది విద్యార్థులు సాధించారు. అలాగే జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 440 మార్కులు గాను 435 మార్కులు నలుగురు, 434 మార్కులను నలుగురు, 433 మార్కులను ముగ్గురు, 420 పైగా మార్కులను 22 మంది విద్యార్థులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 991 మార్కులు ముగ్గురు విద్యార్థులు, 990 మార్కులను నలుగురు విద్యార్థులు, 989 మార్కులను 9 మంది విద్యార్థులు, 980 పైగా మార్కులను 120 మంది విద్యార్థులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో 1000 మార్కులు కాను 991 మార్కులను ఒకరు, 990 మార్కులను ఇద్దరూ, 98 మార్కులను ఇద్దరు, 980 పైగా మార్కులను 12 మంది విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో శ్రీ సరస్వతి విద్యా సంస్థల చైర్మన్ ఏవి రమణారెడ్డి, డైరెక్టర్లు గణేష్ రెడ్డి, గంగా శంకర్ రెడ్డి, సీఈవో ఎన్ వి సురేష్, డీన్స్, ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# ప్రజలు హక్కులు కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రామచంద్రపురం, శమంతాపూడి గ్రామాలలో విగ్రహ ప్రతిష్ట
- పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు హక్కులు కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ శమంతా పూడి గ్రామంలోశ్రీ నాగరపమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొని స్వామివార్లకుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డాక్టర్ లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ మంచి ప్రభుత్వంలో మంచి ఆలోచనలతో మంచి కార్యక్రమాలతో ప్రజల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం, శామంత పూడి గ్రామ టిడిపి నాయకులు, మహిళలు, ఒంగోలు పార్ల మెంట్ టిడిపి ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ బుదంగుంట్ల బాలయ్య, మండల నాయకులు సానే సుబ్బయ్య, చిన్నా, వి.సి రెడ్డి టిడిపి జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో అన్నా



మార్కాపురం, మేజర్‌న్యూస్: కంభం మండలం కందులపురం గ్రామంలో కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, విజయశాంతి కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు అయిన స్వర్ణలత, అశోక్‌రెడ్డి లను ఆశీర్వదించిన గిద్దలూరు మాజీశాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## డాక్టర్ షంషీర్ ఆలీబేగ్ సేవలు ప్రశంసనీయం



మార్కాపురం, మేజర్‌న్యూస్: వేసవి కాలంలో ప్రజల దహార్తిని తీర్చేందుకు షంషీర్ అలీ బేగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు అన్నారు. డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కోర్టు సెంటర్లో మినరల్ ఉచిత చలివేంద్రాన్ని అన్నా రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో సామాజిక దృక్పథంతో ఇంజనీరింగ్ కళాశాలలను స్థాపించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు మరోవైపు వేసవి కాలంలో ప్రజల దహార్తిని తీర్చేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని అన్నారు. షంషీర్ అలీ బేగ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం సెక్రెటరీ మేడ బద్రీనాథ్ మాట్లాడుతూ సామాజిక దృక్పథంతో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న షంషీర్ అలీబేగ్ సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పిఎల్‌పి యాదవ్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ సిహెచ్ కనకదుర్గ, షమ్ ఉల్ –ఉలం కాలేజీ చైర్మన్ మీర్జా జాఫర్ అలీ బేగ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోలమారు శ్రీనివాస రెడ్డి, డాక్టర్ సయ్యద్ మక్బూల్ బాషా, వైసిపి నాయకులు పోరెడ్డి చెంచిరెడ్డి, బచ్చు జనార్దన్, బొగ్గరపు శేషయ్య, చిత్తిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడు డాక్టర్ జి.కె.మోహన్ రెడ్డికి సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక టెన్నిస్ స్టేడియం నందు గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ జీకే మోహన్ రెడ్డి సైకాలజీ విభాగంలో కుప్పం ద్రవిడియన్ విశ్వవిద్యాలయం నుంచి పి.హెచ్.డి, డాక్టరేట్ అవార్డు స్వీకరించిన సందర్భంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సి.హెచ్.రంగారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అంధత్వ నిర్మూలన కొరకు కృషి చేయాలన్నారు. కార్యదర్శి రాఘవులు, రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి త్రిమూర్తి రెడ్డి, ఖాదర్ బాషా, శివప్రసాద్, చంద్రశేఖర్, రామచంద్రారెడ్డి, డా.శ్రీనివాసులు, కోటయ్య గౌడ్, టపావళి, డా.సందీప్, డా.సుదర్శన్ రెడ్డి, టెన్నిస్ కోచ్ మురళీమోహన్ రెడ్డి, డా.సతీష్, మహేష్ కుమార్, అబ్దుల్లా, రంగయ్య, అంకిరెడ్డి మొదలగు టెన్నిస్ సభ్యులు పాల్గొని అభినందనలు తెలియచేశారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో హనుమంతుని పాడు గ్రామ అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణమునకు కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఆదేశాల మేరకు హెచ్‌ఎం పాడు టిడిపి మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూసి రామకోటి రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు జాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మండల నాయకులు కత్తిరిపాలు, కొప్పుల బాల వెంకటేశ్వర్ల రెడ్డి, గంటా ఆదినారాయణ రెడ్డి, హరినాథ్ రెడ్డి, దుగ్గింపూడి అంకిరెడ్డి, గంట పెద్దిరెడ్డి, మొండెద్దు చిన్నపరెడ్డి, గంటా రవీం ద్రారెడ్డి, ఎక్కుంటి వెంకటనారాయణ రెడ్డి, కత్తి కిషోర్, కత్తి అజయ్ పాల్గొన్నారు.

## బిఆర్ ఆక్స్ఫర్డ్ జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలు ప్రభంజనం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బిఆర్ ఆక్స్ఫర్డ్ జూనియర్ కాలేజ్ ప్రథమ సంవత్సరంలోనే ప్రథమ సంవత్సర ఉత్తమ ఫలితాలను సాధించింది. శనివారం ప్రకటించిన జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు ఎంపీసి గ్రూపులో టౌన్ టాప్ –465 మార్కులు, సిహెచ్ రిత్విక్, ఎన్.భువన, టౌన్ సెకండ్ 464మార్కులు, షేక్ వదూద్, వి.శ్రీరామ్, కె.రిషిత సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి గ్రూపులో టౌన్ టాప్ 434మార్కులు, డి.నాగ గంగ స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సాధించారు. అలాగే 460 ఒసాధించిన వారు 10 మంది, 450 సాధించిన వారు 23 మంది,430 సాధించిన వారు 40 మంది, 400 సాధించిన వారు 72 మంది ఉన్నారని కళాశాల యాజమాన్యం తెలిపింది. కళాశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను, అధ్యాపకులను బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరెస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు బాలభాస్కర్, నరేంద్ర, షియాజ్, రాంబాబు అభినందించారు.

## వెంకటనరసయ్య లక్ష్మమ్మ కళాశాల విద్యార్థుల ప్రతిభ







సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో మండలంలోని శీలంవారిపల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ప్లస్2 కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సంవత్సరం ఫలితాల్లో అత్యుత్తమ విశేష ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో సీనియర్ ఇంటర్ యంపిసి విభాగంలో గోగుమహాలక్ష్మి అను విద్యార్థిని 1000 మార్కులుకు గాను 971 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్లస్ కళాశాలల్లో మొదటి ర్యాంకు సాధించగా సీనియర్ ఇంటర్ బైపిసీ విభాగంలో కానగారిరేవతి అను విద్యార్థిని 1000 మార్కులుకు 962 మార్కులు సాధించి మండలస్థాయి ప్రథమస్థానంలో నిలిచినట్లు అదేవిధంగా సీనియర్ ఇంటర్ యంపిసి విభాగంలో జొన్నలగడ్డ జ్యోతి 911, వాకా సాయికీర్తన 822,లక్కిపోగు అజిత 805 మార్కులు సాధించినట్లు సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో లక్కిపోగు అఖిల 905,నూరిపోగు మాధురి 765 మార్కులు సాధించినట్లు అధ్యాపక సిబ్బంది తెలిపారు.అదేవిధంగా జూనియర్ ఇంటర్ యంపిసిలో నారువెంకటేశ్వర్లు 470 మార్కులుకు 450మార్కులు సాధించి మండలస్థాయి ప్రథమస్థానం కొండమల్లు శ్రావణి 437,ఆర్.కాశీనాగేశ్వరి 411,పి.ప్రియాంక 401 సాధించినట్లు జూనియర్ ఇంటర్ బైపీసీలో డి.జాను 440మార్కులుకు 341,కె.మౌనిక 336 మార్కులు సాధించినట్లు అదేవిధంగా సీనియర్ ఇంటర్ విభాగం మొత్తం విద్యార్థులు 34 మందికి 23 మంది, జూనియర్ ఇంటర్ మొత్తం విద్యార్థులు 28 మందికి 16 మంది పాసైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ యన్.తిరపతయ్య,అధ్యాపకులు తెలిపారు. ఈసందర్భంగా కళాశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు అధ్యాపకులకు మంచిపేరు తీసుకువచ్చిన విద్యార్థులను కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, పలువురు ప్రముఖులు, గ్రామస్తులు, అభినందనలు తెలిపారు.

## ఇంటర్‌లో మెరిసిన అక్షర విద్యార్థులు







పామూరు, మేజర్ న్యూస్: ఇంటర్ ఫలితాలలో అక్షర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారు. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో అక్షర జూనియర్ కళాశాలకు చెందిన షేక్. అకీబ్ 1000 మాటలకు 988 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచాడు. ఎంపీసీలో కొర్రపాటి మానస 985, ఎస్వి అంజలి 985, ఎస్వి దిలీప్ 983, సౌమ్య 982 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో షేక్. అప్సియ 950, సీఈసీ విభాగంలో జి. అమూల్య 934, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె. అంజన్ సాయి 470 మార్కులకు 460, ఎం. నవీన 460, పి. నాగమణి 460, ఎన్. లక్ష్మీ ప్రణవి 458, కె. పూజిత 452, బైపీసీ విభాగంలో టి. సరస్వతి 409, సీఈసీ విభాగంలో వై. సౌమ్య 460, అక్షయ 456 మార్కులు సాధించారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా అక్షర జూనియర్ కళాశాలలో ర్యాంకుల ప్రభంజనం సృష్టించడం పట్ల విద్యార్థులను, అధ్యాపకులను అక్షర విద్యాసంస్థల డైరెక్టర్ కదిరి బాబు రంగారావు అభినందించారు.

## క్రీడాపోటీలకు కెబిఆర్ ఉద్యాన కళాశాల విద్యార్థి ఎంపిక



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు ఉద్యాన కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ తేజ్ అను విద్యార్థి ఇటీవల ఉద్యాన విశ్వవిద్యాలయం అధ్వర్యంలో జరిగిన ఉద్యాన కళాశాలల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో రాణించి విశేష ప్రతిభ కనబరచి మేనెలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య నగరంలో జరిగే జాతీయస్థాయి ఉద్యాన క్రీడా పోటీలలో పరుగుపందెం పోటీలో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. ఈసందర్భంగా మేనెల రెండవ తేదీ నుండి అయిదవ తేదీవరకు జరిగే జాతీయ స్థాయి క్రీడల్లో ఉద్యాన విశ్వవిద్యాలయం తరపున పాల్గొనాలని యూనివర్సిటీ నుండి పంపించిన అర్హతకాపీని శనివారం కళాశాలలో కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి విద్యార్థి చరణ్ తేజ్‌కు అందజేసి అభినందించారు. ఈసందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ కళాశాల తరపున రాష్ట్రస్థాయి క్రీడలలో రాణించి గుర్తింపు తీసుకు వచ్చిన విద్యార్థి చరణ్ తేజ్ జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి కళాశాలకు మంచిపేరు ప్రతి ఫలు తీసుకురావాలని తెలిపి విద్యార్థి చరణ్ తేజ్ కు ముందస్తు అభినందన శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో కదిరి పార్థసారథి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సుస్మిత, డి.మాలకొండయ్య, ఖాసిం బాషా, రహిమాన్, రమణయ్య, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరిక్షన్‌బాబుకు ఆలయ కమిటీ సన్మానం



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: శ్రీ కాటమరాజు ఆలయ పరిధిలో 30 విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేసి వెలుగులు నింపినటువంటి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్ బాబుని కలిసి సన్మానించినటువంటి కాటమరాజు ఆలయ కమిటీ నూతన అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ ఆలయం ముఖ్య బాధ్యులు పిఎల్‌పి యాదవ్, యాదవ సోదరులు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ తన పరిధిలో ఉన్నంతవరకు కాటంరాజు దేవస్థానం అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని వెలిగొండ ప్రాజెక్టు నీరు వచ్చే లోపు ఒక సర్వే నిర్వహించి బద్విడు చెర్లోపల్లి వైపు నుంచి రెండో మార్గాన్ని అభివృద్ధి చేద్దామని దానికి సంబంధించి తాను కూడా నూతన రోడ్డు సర్వేకు కమిటీ సభ్యులతో కలిసి పాదయాత్ర చేస్తారని తెలియజేశారు. సంబంధిత శాఖల అధికారులను తీసుకొని వరకు రోడ్డు వేయ దానికి ఉన్నటువంటి మార్గాల మీద అన్వేషణ చేద్దామని వారు తెలిపారు. అనంతరం కాటంరాజు ఆలయ నూతన కమిటీ అధ్యక్షులుగా నియమితులైన టువంటి గుమ్మా గంగరాజు యాదవ్‌కు శాలువా కప్పి ఎరిక్షన్ బాబు సన్మానించారు భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి రాష్ట్ర స్థాయిలో అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని సూచించారు.

## అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వ్యాసరచన పోటీలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకుని వేమూరు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శనివారం,స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల కు వేరువేరుగా ఈ వ్యాస రచన పోటీలు నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత విధానం పై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.పోటీలలో గెలుపొందిన వారికి 14వ తేదీ అంబేద్కర్ జయంతి సందర్భంగా మొద టి బహుమతిగా రూ3000లు, రెండో బహుమతిగా రూ 2000 లు,మూడవ బహుమ తిగా రూ 1000ల నగదు ప్రోత్సాహకా లను అందించడం జరుగుతుందన్నారు.పోటీ పరీక్షల్లో పాల్గొని పరీక్ష వ్రాసిన అభ్యర్థులకు ఆదివారం వారు సాధించిన మార్కులు తెలియపరుస్తావని అంబేద్కర్ యూత్ సభ్యులు తెలియజేశారు.పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి తమ అభినందనలు తెలియజేశారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీహర్షిణి కళాశాల ప్రభంజనం

## ఉత్తమ ఫలితాలతో సత్తా చాటిన విద్యార్థులు




ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీహర్షిణి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ పరంపర కొనసాగించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగం నందు బత్తుల ధరణి 470 మార్కులకు 466 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నది. ఎస్.భార్గవి, పి.లక్ష్మీనారాయణ పి.హృదయ బాబు 465 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. జూనియర్ బైపిసి నందు జి.ఉజ్వల హర్షిణి 440 మార్కులులకు గాను 431 మార్కులతో ప్రథమ స్థానం పొందినది. ఎంఈసి విభాగం నందు 500 మార్కులకు 467 మార్కులు, సీఈసీ విభాగం నందు 500 మార్కులకు 465 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. సీనియర్ ఇంటర్లో ఎంపీసీ విభాగం నందు అడక మధు కిరణ్ 1000 మార్కులకు గాను 988 మార్కులు, ఎస్.కె షీరున్నీష 988 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. వి.జాన్ తేజ, యూ.శ్రావణి 986 మార్కులు సాధించి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. బైపీసీ విభాగం నందు కటారి హారిక 973 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంఇసి విభా గం నందు సుహాసి 953 మార్కులు సిఇసి విభాగం నందు సింగమశెట్టి సాయి దుర్గ 959 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. జూనియర్ ఇంటర్ నందు 460 పైగా 39 మంది, 400 పైగా 281 మంది, సీనియర్ ఇంటర్ నందు 980పైగా 18 మంది 900పైగా 300 విద్యార్థులు విజయం సాధించారు.

ఈ సందర్భంగా పురస్కరించుకుని కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రెటరీ అండ్ కరస్పాం డెంట్ గోరంట్ల కవిత, కళాశాలల డీన్ దాడి ఆంజనేయులు, అకాడమిక్ డీన్ కరణం నారాయణ, ప్రిన్సిపాల్స్ దివి రమేష్, ఎం. ఏడుకొండలు, ఎఒ నంబూరి శ్రీనివాసరావు, అభినందించారు.

## మా వారసత్వ భూముల కబ్జాను ఆపండి

### మీడియాతో సర్వేరెడ్డిపాలెం దళిత రైతులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: తాతల నుండి వారసత్వంగా సంక్రమించిన తమ భూములను ఆక్రమణ దారుల చెర నుండి విడిపించాలని, అదేవిధంగా ఆ భూములలో జరుగుతున్న అక్రమ మైనింగ్ ను వెంటనే నిలిపి వేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఒంగోలు మండలం సర్వే రెడ్డిపాలెం గ్రామానికి చెందిన దళిత రైతులు కోరారు. ఒంగోలు ఎంసీఏ భవన్లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బాధిత దళిత రైతు దాసరి సుధాకర్ రావు మాట్లాడుతూ తమ తాతల ద్వారా సర్వే రెడ్డి పాలెం గ్రామంలోని సర్వే నెంబర్ 197/1, 197/2, 197/3లలో 5 ఎకరాల 47 సెంట్ల డీకే భూమి తమ కుటుంబీకులకు వారసత్వంగా వచ్చిందన్నారు. అయితే గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులు తమ భూమిని ఆక్రమించారన్నారు. డీకే పట్టా, పాస్ పుస్తకం, ఆన్లైన్లో కూడా తమ పేర్లు ఉన్నాయని, అయినప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని రెవిన్యూ అధికారులు ఫిర్యాదు పట్టించుకోవటం లేదని అన్నారు. జిల్లా పోలీసు అధికారి కూడా వినతిపత్రం సమర్పించామని అయినా ఫలితం రాలేదని అన్నారు. వెంటనే అధికారులు చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఎల్లావుల అంకమ్మ, అడ్డగిరి లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెస్సార్ విద్యార్థుల విజయభేరి





చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఇంటర్ పరీక్షల ఫలితాలలో చీమకుర్తి ఎం.ఎస్.ఆర్. జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి. రెండవ సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో బల్లిపల్లి శివాని 984/1000 మార్కులు సాధించి చీమకుర్తి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. పోకల జయ వర్షిని 978/1000 మార్కులు, వేముల దేవిక 970/1000 మార్కులు, బైపీసీ ఇంగ్లీష్ విభాగంలో ముక్త వరపు శ్రీవాణి 970/1000 మార్కులు, సీఈసీ విభాగంలో గుంజి రిబ్కా 917/1000మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ విభాగంలో మాకాని దివ్యశ్రీ 464/470 మార్కులు చీమకుర్తి మండలం మొదటి స్థానంలో నిలిచారు. రామడుగు వెంకట శ్రీవల్లి 459/470 మార్కులు, గోసు యామిని ప్రియ 459/470 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎం.ఎస్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ వి.వి.శివారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎం.నాగార్జునరెడ్డి, ఎం. గోపి కృష్ణారెడ్డి, వి.వెంకారెడ్డి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.





## కెజిబివి విద్యార్థులు 69 శాతం ఉత్తీర్ణత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం శనివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో మండలకేంద్రమైన సీఎస్ పురం కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు చదువుతున్న ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 69శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు కెజిబివి ప్రిన్సిపాల్ షేక్ రేష్మ తెలిపారు. కెజిబివి నందు సీనియర్ ఇంటర్ బైపీసీలో కె.హారిక 908, జి.విమల 835, వి.అర్చన 826, వై.అభిగైల్ 820 మార్కులు సాధించినట్లు అదేవిధంగా జూనియర్ ఇంటర్ బైపీసీ నందు సునీత 400, ఖైసార్ 352, అమూల్య 331, శరణ్య 325 మార్కులు సాధించినట్లు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం మొత్తం విద్యార్థులు 18 మందికి 14 మంది, మొదటి సంవత్సరం 18 మందికి 13 మంది పాసైనట్లు ప్రిన్సిపాల్ రేష్మ తెలిపారు.

## ర్యాంకులు సాధించిన కళాశాల విద్యార్థులు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో సంతమాగులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం పరీక్షలు 78మంది రాయిగా వీరిలో 36మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. బైపిసి ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎం కోమలి 1000 మార్కులకు గాను 951. మార్కులు ఎం దుర్గాప్రసాద్ సీనియర్ బైపిసి 1000మార్కులకు 928మార్కులు సాధించినట్లు తెలిపారు మొదటి సంవత్సరం ఫలితాలలో కే సురేఖ హెచ్ఇసిలో 500 మార్కులకు గాను 475 మార్కులు సీఈసీలో షేక్ నజీర్ అబి 418మార్కులు సాధించినట్ల ప్రిన్సిపల్ తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రగతి కళాశాల ఫస్ట్



కొమరోలు, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ జూనియర్, సీనియర్ ఫలితాలలో కొమరోలు లోని ప్రగతి జూనియర్ కళాశాల మొదటి స్థానంలో నిలిచింది. ఎంపీసీలో 965 మార్కులతో ధరణి కుమార్ మండల మొదటి స్థానంలో నిలువగా, బైపీసీలో 960 మార్కులతో శిరీష మొదటి స్థానంలో నిలిచింది. అదే కళాశాలకు చెందిన మౌలాలి 957 మార్కులతో రెండవ స్థానంలో నిలిచాడు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన తబిత, జమాల్, ముంతాజులు తర్వాత స్థానాల్లో నిలిచారు. జూనియర్ ఇంటర్ లో కూడా అదే స్థానాల్లో కొనసాగడం జరిగింది. అయితే మండలానికి చెందిన పసుపులేటి సౌమ్యశ్రీ విజయవాడలో ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతూ 470 మార్కులకు 465 మార్కులు సాధించి రాష్ట్రంలో టాపర్గా నిలవడంతో మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు. ప్రగతి కళాశాల డైరెక్టర్లు కృష్ణారెడ్డి, సందీప్ రెడ్డిలు అలాగే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఉత్తమ ప్రతిభను కనబరిచి, మెరుగైన ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది.

## సంతమాగులూరు ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఎన్నిక



సంతమాగులూరు మేజర్ న్యూస్: సంతమాగులూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సంతమాగులూరులోని మండల పరిషత్ కార్యాలయ భవనంలో ఎన్నుకున్నారు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కంచర్ల సుబ్బారావు కార్యదర్శి కాలేషా వలి. ట్రెజరుగా మొగిలి సుబ్బారావు సహాయ కార్యదర్శిగా నాగూర్ కార్యవర్గ సభ్యులుగా రావిపాటి శేషు బాల ఆంజనేయులు లను ఎన్నుకున్నారు.

## పలు శుభకార్యాల్లో జనసేన ఇన్చార్జి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన శ్రీ సీతారామ స్వామి అన్నప్రసాద కార్యక్రమానికి, దొడ్డ వారి వివాహ మహోత్సవానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్‌సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లం కొండ గోపి, కంబం వెంకటరమణ, షఫీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జెపి చెరువు గ్రామ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీనెమలిగుండ్ల రంగనాయకస్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల 14వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదేశాలతో ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు చేశారు. శనివారం ఆలయంలో అంకురార్పణ కార్యక్రమం వేదమంత్రాల మధ్య మార్చకులు ప్రారంభించారు. ఉదయం 5 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయం వద్దకు వస్తుండడంతో అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈనేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి దంపతులకు ఆలయఈవో, అధికారులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి భక్తులకు అందుతున్న సదుపాయాలను ఏర్పాట్లను పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండలం తెలుగుదేశం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లి రవణమ్మ మృతి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపక కన్వీనర్ రావులపల్లి రవీంద్రనాథ్ మాతృమూర్తి రవణమ్మ(92) గుండెపోటుతో నేడు విజయవాడలోని వారి స్వగృహంలో మృతి చెందారు. ఆమె సిపిఐ, ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. తుది శ్వాస వరకు సిపిఐ పార్టీ సభ్యురాలుగా కొనసాగుతూనే ఉండడం విశేషం. రవణమ్మ మృతి సమాచారాన్ని తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె. రామక్రిష్ణ తదితరులు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం విజయవాడలోని మధుర నగరంలో ఆమె అంత్యక్రియలు జరగనున్నాయి.


## 15న అరుణ, అంకమ్మరావులకు అభినందన సభ


ఒంగోలు, మేజర్‌న్యూస్ : విశ్వావసు ఉగాది సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉగాది పురస్కారాలను అందుకున్న నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం)

గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావులను ఒంగోలు సాహిత్య సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15న మంగళవారం సాయంత్రం 5గంటలకు స్థానిక ఒంగోలులోని యన్‌టిఆర్ కళాక్షేత్రంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించనున్నట్లు నిర్వాహకులు నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబులు ఒక ప్రకటనలో తెలిపారు.









# శాస్త్రోక్తంగా శ్రీహరిహర క్షేత్రం మహాపూర్ణాహుతి, మహా కుంభాభిషేకం



**పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు**

**వార్షికోత్సవ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్**


**నయనమనోహరం నగరోత్సవంలో భక్త జన సందోహం**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగరావు దంపతులు వారి కుటుంబ సభ్యుల అధ్వర్యంలో అత్యంత వైభవంగా ముగిశాయి. శనివారం ఉదయం ఆలయంలో వేంచేసి వున్న సర్వదేవతలకు విశేష అభిషేకాలు విశేష పూజలు ఆగమ విశారాధ కృష్ణశర్మ బృందం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులను, శిద్దా పాండురంగారావు దంపతులకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. వార్షికోత్సవం సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామికి రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతులు విలువైన కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా సువర్ణ హృదయ లక్ష్మిశ్రీదేవి, హృదయ భూదేవి బంగారు ఆభరణం, రజిత సువర్ణ డాలర్‌తో కూడిన యజ్ఞోపవేతం కానుకను స్వామి వారికి అందచేశారు. కీలక ఘట్టంగా భావించే మహా సంప్రోక్షణ, ఆస్థాన వేదపండితులతో మహా కుంభాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ హరిహర క్షేత్రం వార్షికోత్సవంలో స్థానిక నాయకులతో కలసి సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్ హాజరయ్యారు. స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా కుటుంబ సభ్యులకు ఆశీర్వదాలతో పాటుగా అమ్మవారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు భోజన సదుపాయాలు కల్పించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

**కనుల పండువగా నగరోత్సవం**

శనివారం సాయంత్రం జరిగిన శ్రీ హరిహర క్షేత్ర సర్వదేవతల నగరోత్సవం నయనా నందకరంగా సాగింది. శిద్దా రాఘవరావు దంపతులు ఆధ్వర్యంలో జరిగిన నగరోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబసభ్యులు, గ్రానైట్‌రంగాలకు





చెందిన ప్రముఖులు, దర్శి,ఒంగోలు, కందుకూరు, మార్కాపురానికి చెందిన ఆర్యవైశ్యనాయకులు పాల్గొన్నారు.

# పేదల ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబునాయుడు: ఎమ్మెల్యే ఇంటూరి




కందుకూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 13 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.1352070ల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల పాలిట ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం వచ్చాక వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కందుకూరు నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 33 మంది పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1352070 విలువైన చెక్కులను అందించడం జరిగింది. గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామానికి చెందిన పాపనబోయిన మహేంద్ర - రూ.202820లు మొగులూరు గ్రామానికి చెందిన అక్కిలగుంట రాధిక రూ.73306, స్వర్ణాజిపురం గ్రామానికి చెందిన గుడ్లూరు వెంకటేశ్వర్లు - రూ.35200లు, అడవిరాజుపాలెం గ్రామానికి చెందిన అక్కిలగుంట రావమ్మ రూ.147002లు, చేవూరు గ్రామానికి చెందిన నక్కల ప్రసాద్ - రూ.300629లు, కందుకూరు పట్టణం దూబగుంట గ్రామానికి చెందిన పాలడుగు భాస్కరరావు రూ.45350లు, బూడిదపాలెంకు చెందిన షేక్ హలీ మున్నీసా రూ.37983లు, సంతోష్‌నగర్‌కు షేక్ రిజ్వానా- రూ.20000లు, లింగసముద్రం మండలం గంగపాలెం పాలెం గ్రామానికి చెందిన బొమ్మల సింగయ్య రూ.52500లు, లింగసముద్రం గ్రామానికి చెందిన గోళ్ళ శ్రీనివాసులు - రూ.25000లు పెద్దపవని గ్రామానికి చెందిన పటాన్ మహబూబ్ ఖాన్ రూ.112000లు, ముత్తంవారిపాలెం గ్రామానికి చెందిన యల్లావుల గోపాల్ రూ.100280లు, బసిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన దొరిశాల శాంతమ్మ రూ.20000లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారా చెక్కులు తీసుకుని లబ్ధిదారులు మా ఆరోగ్య సమస్యల స్పందించి ఇంత మొత్తములో చెక్కులు పంపిణీ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ నాయబ్ రసూల్, మహర్షి శీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# శుభకార్యాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్






ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ శనివారం పలు శుభ కార్యా లయాల్లో పాల్గొన్నారు. ముందుగా నగరంలోని 36వ డివిజన్ నందు కృతి ప్రకృతి ప్యూర్ మిల్లెట్స్ ఫుడ్స్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నగరంలోని లింగారెడ్డి ఫంక్షన్ హాల్ నందు దుగ్గెంపూడి శ్రీనివాసులరెడ్డి కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు. ఆశీర్వదించారు. అక్కడ నుండి ఒంగోలు నగరంలోని స్వాతి ఫంక్షన్ హాల్ నందు నువ్వుల రాఘవరావు మనమరాలు ఓణిల వేడుకల్లో పాల్గొని ఆశీస్సులు అందించారు. అనంతరం విజయ వాడ ఏ కన్వెన్షన్ నందు దేవినేని ఉమామహేశ్వరావు కుమారుని నిశ్చతార్థం వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. దామచర్ల వెంట ముఖ్య నేతలు ఉన్నారు.





# కోవిలంపాడులో సీతారాముల కల్యాణం, గ్రామోత్సవం



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామంలో శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం కళ్యాణ మహోత్సవం సందర్భంగా శనివారం శ్రీసీతారామ చంద్రస్వాముల కళ్యాణ మహోత్సవం అనంతరం గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలోని శ్రీగణపతి, శ్రీసీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ప్రతిష్ఠ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి తదుపరి అలంకరించిన కళ్యాణమండపం నందు శ్రీకోదండ సీతారామలక్ష్మణ విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం ఉభయదాతలచే వేదపండితులు పూజలు నిర్వహించి మేళతాళాల మధ్య కళ్యాణమహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించి స్వామివార్లకు ముత్యాల తలంబ్రాలు పోసి మహానైవేద్యం సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి అనంతరం భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ మీద స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ప్రతిష్ఠించి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. సీతారాముల కళ్యాణమహోత్సవం సందర్భంగా దాతల సహకారంతో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదాతలు, గ్రామపెద్దలు, దేవస్థానం కార్యనిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వాసవి వృద్ధాశ్రమంలో అన్నదానం



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి వాసవి వృద్ధాశ్రమంలో టిడిపి యువ నాయకులు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పందిటి హరీష్ పేద వృద్ధులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. పందిటి హరీష్ తండ్రి పందిటి శివరామకృష్ణయ్య 12వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం కనిగిరి వాసవి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పందిటి హరీష్‌ను పేద వృద్ధులు అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ ఆదిత్య ప్రభంజనం



పామూరు, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ ఫలితాలలో పట్టణంలోని శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. రత్నం విద్యాసంస్థల వారి శ్రీ ఆదిత్య కళాశాలను ప్రారంభించినప్పటి నుంచి ప్రతి ఏటా వస్తున్న అద్భుతాల పరంపరను కొనసాగిస్తుంది. ఈ క్రమంలో శనివారం ప్రకటించిన ఫలితాలలో ప్రథమ సంవత్సరం ఇంగ్లీష్ మీడియం సిఇసి విభాగంలో ఇర్లా సాయి సరయి 500 మార్కులకు 482 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది. ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ మీడియం సిఇసి విభాగంలో బి.పల్లవి 1000 మార్కులకు 890, ఎంపీసీ విభాగంలో ఎం. మహేష్ 857, జి.దివ్య 807 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, అధ్యాపకులను శ్రీ ఆదిత్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు అభినందనలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో జీజేసి విద్యార్థుల ప్రతిభ







కనిగిరి, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం హెచ్ఈసిలో ఎన్. అభినాష్ రాజు 1000 మార్కులకు గాను 954 మార్కుల తో టౌన్ టాప్‌గా నిలిచారు. సెకండ్ ఇయర్ ఎంపీసిలో కె.చందు 1000 మార్కులకు గాను 937 మార్కులు, కె.సుమంత్ ఒకేషనల్ 1000 మార్కులకు 909 మార్కులు, సీఈసీలో బి.వెంకట కళ్యాణి 1000 మార్కులకి 820 మార్కులు సాధించారు. ఇంటర్ పరీక్ష ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ పి.రమణారెడ్డి, కళాశాల అధ్యాపకులు వారిని అభినందిం చారు.

## ఇంటర్ ఫలితాల్లో గౌతమి విద్యార్థుల సత్తా







చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ ఇంటర్మీడియట్ బోర్డు శనివారం విడుదల చేసిన ఫలితాలలో చీరాల శ్రీ గౌతమీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఘనమైన ఫలితాలు సాధించి కళాశాల తన విశిష్టను మరో మారు చాటుకుంది. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో డి.సాహితి, బి.పూర్ణ పృథ్వీ 470కి 465 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. బి.చంద్రిక, గీతికా, రిజ్వానా, చరితశ్రీ, కౌషిత సాయినాగ 464 మార్కులతో రెండవ స్థానంలో నిలిచారు. జూనియర్ ఇంటర్ బైపిసి చంద్రిక 434/440 మార్కులతో టౌన్ ఫస్ట్, స్నేహిత 433 మార్కులతో టౌన్ సెకండ్ సాధించారు. సీనియర్ ఇంటర్ యంపిసిలో జయ దుర్గ, యోగానంద్ 988 /1000 మార్కులతో టౌస్ ఫస్ట్ సాధించారు. కార్తీక్ మహేంద్ర రెడ్డి 987, యామిని 985 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో సజ్జా చైతన్య వాణి, కమల కుమారీ 982/1000 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించారు. వివేక్ వర్ధన్ 971 మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు మరియు అధ్యాపక బృందానికి శ్రీ గౌతమీ విద్య సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు అభినందనలు తెలియచేశారు.

## రిజిస్ట్రేషన్ లేని కంపెనీలల్లో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు

**- డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్**




కనిగిరి, మేజర్‌న్యూస్: రిజిస్ట్రేషన్ లేని ఇన్వెస్ట్మెంట్ కంపెనీలలో ప్రజలు తాము కష్టపడి సంపాదించిన డబ్బు ను పెట్టుబడి పెట్టి మోసపో వద్దని కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ తెలిపారు. ఇంటి పక్కన వారు అనో, తెలిసిన వారు అనో చీటీలు వగైరా కట్టవద్దని చెప్పారు. ప్రాపర్ పర్మిషన్ లేకుండా ఇలాంటివి ఎవరు నిర్వహించినా సరే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని తెలియజేశారు. అటువంటి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ హెచ్చరించారు.

## రక్తదానం చేసి ప్రాణాదాతలవ్వండి





చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని చీరాల పట్టణం పేరాల కారంచేడు రైల్వే గేట్ సెంటర్లో వెస్లీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వైద్యులు నోవాహు నేత్రుత్వంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వందలాదిగా యువకులు పాల్గొని స్వచ్ఛదంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు అతిథులు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎంతోమందికి మరొక జన్మ ఇచ్చిన వారమవుతామన్నారు. అవసరమైన వారికి రక్తం ఇచ్చేందుకు యువత ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కంచర్ల చిట్టిబాబు, కౌన్సిల్లర్లు సల్లూరి సత్యానందం, గొట్టిపాటి ఎబినేజర్, ఆచార్యులు పైడి రాజేష్, సల్లూరి అనిల్, ఎరిచర్ల డాని, యాతం బాబు, దేవతోటి అర్జున్, సంపత్, సందీప్ తదితరులు పేర్కొన్నారు.

## 14న అంబేద్కర్ జయంతి వేడుకలు జయప్రదం చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని డాక్టర్ భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని వెలిగండ్ల అంబేద్కర్ విగ్రహ ప్రాంగాణానికి పెయింటింగ్ మరమ్మత్తులు అంబేద్కర్ వారసులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తరపున సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు జేపీ రాజ్ మాదిగ వెలిగండ్ల స్థానిక సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, టిడిపి జిల్లా ఎసి సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజు మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య, కుమ్మరికుంట ఇశ్రాయేలు, గోన దేవ, బద్దిపూ డి జైపాల్, చిన్నయ్య, బద్దిపూడి యంగయ్య, గురయ్యా తదితరులు పాల్గొని ఈ నెల 14న మండలం లోని అన్ని వర్గాలకు చెందిన బడుగు బలహీన ప్రజలు, రాజకీయ నాయకులు అధికారులు విలేకరులు అందరూ వచ్చి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించుకోవటానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## 80 మందికి ఉచిత ఆయుర్వేద వైద్య పరీక్షలు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో నిర్వహించే ఉచిత ఆయుర్వేద వైద్య సేవలను ఉపయోగించుకోవాలని సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఎస్వీ కిషోర్ అన్నారు కర్లపాలెం గణపవరం రోడ్డులోని సత్యసాయిబాబా మందిరంలో పేరలి ఆయుర్వేద వైద్యశాల వైద్యులు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ను నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ పాతూరి సిద్దార్థ పాల్గొని విద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఎటువంటి దుష్ప్రభావం చూపని,దీర్ఘకాలిక వ్యాధులు సహితం తగ్గించే ముందులు ఆయుర్వేదం అని ప్రతి ఒక్కరు ఈ శిబిరంను ఉపయోగిఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవల జిల్లా ఇంచార్జి తుమ్మల శ్రీనివాసరావు, కోకి కృష్ణారెడ్డి,కొల్లిపర సుబ్బారావు, శివయ్య,సుబ్బారెడ్డి, విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఎక్సైజ్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు వారి సిబ్బందితో కలిసి శనివారం మండలంలో దాడులు నిర్వహించగా దిండి పంచాయితీ జంపని వారి పాలెం ప్రభుత్వ పాఠశాల ఎదురుగా చర్చికి ఉత్తర దిక్కున 100 మీటర్ల దూరంలో తాటితోపలో 100 లీటర్ల బెల్లంఊట, 10 లీటర్ల నాటు సారా కనుగొని వాటిని స్వాధీనం చేసుకున్నట్లు నగరం ఎక్సైంజ్ మరియు ఎన్ఫోర్స్మెంట్ సీఐ ఎం. శ్రీరాంప్రసాద్ తెలియజేశారు. ఈ దాడుల్లో ఒంగోలు ఎన్ఎక్స్పెక్టర్ ఎస్ .రామారావు, సబ్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, బాపట్ల ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు, రేపల్లె ఇన్స్పెక్టర్ టి. రాజశ్రీ,, వారి సిబ్బంది మరియు నగరం ఎక్సైంజ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు పగలగొట్టారు.. నిర్మాణం మరిచారు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రోడ్డు పగల కొట్టారు రహదారిని నిర్మించడం మరిచారని వాహనదారులు వాపోతున్నారు. కర్లపాలెం మండలం యాజలి నుంచి గుడిపూడి వెళ్లే రోడ్డులో అక్కడక్కడ గోతులు ఉండి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మించేందుకు కాంట్రాక్టర్ ఉన్న రోడ్డును నెల క్రితం పగలకొట్టి వదిలేసాడు. అటుగా నిత్యం పొన్నూరు,కాకుమాను వైపు వెళ్లే ద్విచక్రవాహనదారులు బైక్లు అదుపుతప్పి కిందపడి గాయాలు అయిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోని పగలకొట్టిన చోట రోడ్డు వేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## ధ్యాస పెట్టి పనిచేస్తే ఏదైనా సాధ్యమే



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ధ్యాస పెట్టి పనిచేస్తే ఏదైనా సాధ్యమని ధ్యాస పెట్టి మనస్సు తో చదివిన ,ఆటలు ఆడినా ,పనిచేసిన ధ్యానం చేసినట్లేనని గుంటూరు ధ్యాన మాస్టర్ ఆచార్య డి.సుబ్బారావు అన్నారు. కర్లపాలెం గురువాణి ధ్యాన కేంద్రంలో చైత్ర పౌర్ణమి ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే నిత్య జీవితంలో ధ్యానం అలవాటు చేసికోవాలన్నారు. ధ్యాన పరులకు ధ్యాన ప్రసాదంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కూనం చంద్రశేఖర్, లీలాకుమారి, ధ్యాన మాస్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘన జీవామృతం తయారీతో భూసారం పెంపు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని చలివేంద్రం, చందలూరు గ్రామాలలో ఏపీసీఎన్ ఎఫ్ సిబ్బంది, కొంతమంది మహిళా రైతులు కలిసి 800 కేజీల ఘనజీవామృతం తయారు చేశారు. ఘన జీవామృతంతో కలిపి విత్తనాలు వేసుకోవడం ద్వారా విత్తనానికి కావలసిన తేమ అంది, సమర్థవంతంగా మొలకెత్తడానికి దోహదపడుతుంది. మొక్కలలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.ఘనజీవామృతం సూక్ష్మజీవులను భూమికి అందించి వాటిని జీవ ఉద్దీపన చేయించి తద్వారా భూమిని సారవంతం చేస్తుందని యం.టి.మేరీ డేటిల్లా వివరించారు. యూరియా, డి.ఎ.పిలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించాలి, రైతుకు ప్రకృతి వ్యవసాయంలో పంట ఖర్చు తగ్గుతుంది దిగుబడి బాగా ఉంటుంది అని రైతులకు సిబ్బంది మూర్తియ్య, మురళీకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమానికి మహిళా రైతులు, ఏపీసీన్ఫ సిబ్బంది హాజరయ్యారు.

## కూలీల ఆటో బోల్తా

**17 మందికి స్వల్ప గాయాలు, ఇద్దరికి తీవ్ర గాయాలు**

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒకవైపు పోలీసులు ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించ వద్దనీ అదేపనిగా ఆటో వాళ్లకు కౌన్సిలింగ్ ఇస్తుంటే ఆటో డ్రైవర్లు అవన్నీ పట్టించుకోకుండా వారి స్వలాభం కోసం ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారు. ఇలాగే స్కూల్ విద్యార్థుల విషయంలో కూడా అశ్రద్ధ చేస్తున్నారు ఒకే ఆటోలో దాదాపు 20 మంది పైన విద్యార్థులను కూడా తరలిస్తున్నారు. ఏదైనా జరిగినప్పుడు తప్ప మిగతా అప్పుడు ఇలాంటివి కనిపించవా అంటూ ప్రజలు వాపోతున్నారు. ఆర్టీవో ఇలాంటివి ముందు ముందుగా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీవోని, పోలీస్ డిపార్ట్మెంట్‌ని కోరుతున్నాను. ఇలాంటివి జరిగే ప్రాణం పోయినాక ఎంతమంది వచ్చినా ఏం లాభం రాక ముందే బాధ్యత వహించాలని ప్రజలు అంటున్నారని భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ అన్నారు.

## అంబేద్కర్ విగ్రహం మెట్ల నిర్మాణ పనులకు కాంట్రాక్టర్ బూసి కోటిరెడ్డి సహకారం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రంలో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వెనకవైపు మెట్ల నిర్మాణానికి ఎంఆర్‌ఎఫ్ టైర్స్ యజమాని, ప్రముఖ కాంట్రాక్టర్ బూసి రామకోటి రెడ్డి రూ.15వేలు విలువ గల కాంక్రీట్ రెడీ మిక్స్ డొనేట్ చేశారు వీరిని హనుమంతునిపాడు అంబేద్కర్ వారసులు మురహరి నరసయ్య కత్తి తిరుపాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు పట్టణ సిఐ కౌన్సిలింగ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పరిధిలోని రౌడీషీటర్లకు నేడు పట్టణ సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రాంబాబు వారితో మాట్లాడారు మీరంతా సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని నేర సంబంధిత కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. రోజువారి పనులు పూర్తి చేసుకున్న తర్వాత నేరుగా ఇంటికి వెళ్లాలని అనవసరంగా రోడ్లపై తిరగవద్దన్నారు. ఎవరికైనా ఇబ్బంది పెట్టినట్లు ఫిర్యాదు అందితే చర్యలు తీవ్రంగా ఉంటాయని, మీ కదలికలపై పోలీసులు నిఘ ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని. మీకు సమస్యలు తలెత్తినట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. మీ పరిసర ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులపై సమాచారం ఇవ్వమని కోరారు.

# జిల్లాలో మెరుగుపడిన ఇంటర్ ఫలితాల ఉత్తీర్ణత







బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యామండలి ఇంటర్ ప్రథమ ద్వితీయ పబ్లిక్ పరీక్షల ఫలితాలు శనివారం విడుదల చేశారు. ప్రైవేటు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు మార్కులు సాధించి తమ సత్తా నిరూపించుకున్నారు. బాపట్ల జిల్లాలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాలలో బాలికల హవా కొనసాగింది. బైపిసి గ్రూపులో చీరాల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన కే దాత్రి శ్రీ 975 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీసీ గ్రూపులో పర్చూరు కు చెందిన ఎస్.కె సమీరా 975 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. బాపట్ల బాలికల జూనియర్ కళాశాలకు చెందిన కే అంకమ్మ దేవి ఒకేషనల్ విభాగంలో 970 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. బాపట్ల జిల్లాలో ఈ ఏడాది ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విభాగంలో 79% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ విభాగంలో జిల్లా 65% మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరం తో పోలిస్తే ప్రథమ సంవత్సరంలో 5 శాతం ద్వితీయ సంవత్సరంలో 8 శాతం ఉత్తీర్ణత శాతం ఏడాది పెరిగింది. విద్యార్థులను పలువురు ప్రముఖులు జిల్లా అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. బాపట్ల బధిరు లు ప్రభుత్వ కళాశాల ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితా లలో 100% ఉత్తీర్ణత సాధించారు. అద్దంకి మండలం బల్లికురవ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవ త్సరం 100%, మొదటి సంవత్సరం73.33% ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ద్వితీయ స్థానంలో నిలిచింది. బాపట్ల నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం 6.6%తో, రెండో సంవత్సరం 50% సాధించి జిల్లాలో ఆఖరి స్థానం కైవసం చేసుకుంది. ఎస్ ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం 44.86%, ద్వితీయ సంవత్సరం 67.80% తో జిల్లాలో ఏడో స్థానంలో నిలిచింది. ప్రైవేట్ కళశాల శ్రీ చైతన్య బాపట్ల పట్టణంలో ప్రభంజనం సృష్టించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి సౌమ్య 466 మార్కులతో ద్వితీయ సంవత్సరం పి శ్రీ పవన్ 989, బైపీసీలో ఏ లోహిత 986 మార్కులతో పట్టణంలో ప్రథమంగా నిలిచారు.

## ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యాసంస్థల జయభేరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉలవపాడు మండలంలోని మూడు ప్రభుత్వ విద్యాసంస్థలు జయభేరి మోగించాయి.కరేడులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినీలు ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు.మొత్తం 15 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఆ విద్యాలయంలోని ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థినీలు 80.76శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 96శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 49 మంది విద్యా ర్థులకు కాను 47 మంది ఉత్తీర్ణులైయరు. ఈ పాఠశాల కు చెందిన సీనియర్ ఇంటర్ విద్యార్థిని జె నీలిమ మం డలంలోని అత్యధిక మార్కులు సాధించారు. బై.పీ.సీ గ్రూపులో ఈ విద్యార్థిని 962/1000 మార్కులు సాధించారు.మోడల్ స్కూల్ లోనే ప్రథమ సంవత్సరం ఇంటర్మీ డియట్ విద్యార్థులు 73శాతం ఉత్తీర్ణత సాధించారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 47 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 40 మంది ఉత్తీర్ణులైయరు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ మండలంలో ప్రైవేట్ జూనియర్ కళాశాలలు లేవు.

## తితిదే గో మరణాలపై అసత్య ప్రచారం సరికాదు



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: తిరుమలలో గో మరణాలు జరుగుతున్నాయని టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ప్రచారాలపై శనివారం సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ ఖండించారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు మనో భావాలను దెబ్బతీసేందుకు, మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు కరుణాకర్ రెడ్డి ఈ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఆరోపించారు. తిరుమలలో రోజుకు 100 ఆవులు చనిపోతు న్నాయని కరుణాకర్ రెడ్డి ఆరోపణలు అవా స్తమన్నారు. గో సంరక్షణపై టీటీడీ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. టీటీడీ గో సంరక్షణపై ప్రత్యేక చర్యలను చేపట్టిందని ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు.

## జూదంతో యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు



దర్శి, మేజర్‌న్యూస్: యువత జూదాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని దర్శి సిఐ వై.రామారావు సూచించారు. దర్శిలో పలు టీ దుకాణాలు టిఫిన్ సెంటర్ల వద్ద క్రికెట్ బెట్టింగ్ గురించి ఆకస్మికంగా సిఐ వై.రామారావు తనిఖీలు నిర్వహించారు. దర్శి పట్టణంలో ట్రాఫిక్ ఎస్ఐ బాషా, ఏఎస్ఐ రాంబాబు ఇతర సిబ్బందితో కలిసి పట్టణంలో ఉన్నటువంటి పలు టీ కేఫ్‌లు, టిఫన్ సెంటర్లు వద్ద ఉన్నటువంటి యువకులను గుర్తించి వారిలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లేదా ఆన్లైన్ గేమింగ్‌లకు పాల్పడుతున్నారేమోనని వారి మొబైల్ ఫోన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్రికెట్ బెట్టింగులకు పాల్పడినటువంటి వారి పైన కఠిన చర్యలు తీసుకొనబడునని సిఐ వై.రామారావు హెచ్చరించారు.

## ఎస్ఐని కలసిన టిడిపి నాయకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముండ్లమూరు ఎస్ఐ కె.కమలాకర్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ ను మండల టిడిపి నాయకులు శనివారం మర్యా ద పూర్వకంగా కలిశారు. ఎస్ఐను మాజీ యంపిపి కోడిగ మస్తాన్, టిడిపి నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, మారెళ్ల, పురిమెట్ల యంపి టిసిలు సుబ్బారావు, చింతపల్లి వెంకటేశ్వర రావు, కొండలు, సాయి, అంచల నాగరాజు తది తరులు కలిశారు. అనంతరం ఎస్ఐ కమల కర్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.



## వైభవంగా శ్రీరామ బైక్ ర్యాలీ

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల పట్టణం భావనారాయణ స్వామి దేవస్థానం ఎదురుగా విశ్వహిందూ పరిషత్, శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో బాపట్ల పురవీధులలో శ్రీరామ శోభాయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. యువకుల కోలాహలం మధ్య జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో డీజే ల సందడితో ఈ ర్యాలీ ఎంతో ఉత్సాహ వంతంగా జరిగింది. ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, విశ్వహిందూ పరిషత్ నాయకులు శివనారాయణ, ప్రతాప్, భావనారాయణ, యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, నాళం నరేష్ , బాల నారాయణ, కొట్ర రామకృష్ణ, మామిడి రమేష్ కుమార్, రాజా శేఖర్, ఉమా మహేశ్వర రావు, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గంగిరెడ్డి మృతి టిడిపికి తీరనిలోటు



దర్శి, మేజర్‌న్యూస్: టిడిపి సీనియర్ కార్యకర్త గంగిరెడ్డి మృతి టిడిపికి తీరని లోటు అని దర్శి మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. ఆయన మృత దేహానికి పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు. గంగిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టౌన్ టిడిపి అధ్యక్షులు యాదగిరి వాసు, పుల్లలచెరువు చిన్న, దిరిశల రామ కృష్ణ, వెంకట రావు, మాల్యాద్రి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని ఎస్ఐ కె.కమలాకర్ కోరారు. ముండ్లమూరులో శనివారం ఎస్ఐ కమలాకర్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు.

## శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాల ఇంటర్ ఎంపిసి ప్రథమ సంవత్సరంలో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి శ్రీ వీరిశెట్టి జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల ఫలితాలలో విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. 2024-25 విద్యా సంవత్సరంలో ఫస్ట్ ఇయర్ పరీక్షా ఫలితాలలో ఎం పి సి గ్రూప్ నందు షేక్ అబిద్ అహమ్మద్ బాష రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్, టౌన్ ఫస్ట్ మార్కులు సాధించారు. 463/470, కోడూరు లక్ష్మీ శైలజ-460/470, బైపీసీలో సాయి పవన్ తేజ స్టేట్ 3వ ర్యాంక్ మరియు టౌన్ ఫస్ట్ మార్కులు సాధించారు. వీరికి 433/440, నలమారి మని 4 వ ర్యాంక్, టౌన్ ద్వితీయ స్థానంలోనిలిచారు. 432/440 మార్కులు వచ్చాయి. అదేవిధంగా సి ఇ సి గ్రూప్ నందు కాలేజీ ఫస్ట్ గురిజాల విక్రాంత్నిలిచారు. 456/500, కాలేజీ సెకండ్ తోట మౌనికనిలిచింది. 452/500మార్కులు సాధించించారు. రెండవ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీగ్రూప్ నందు స్టేట్ 5వ ర్యాంక్ మరియు కాలేజీ ఫస్ట్ గుంటూరి రమ్య కృష్ణనిలిచారు. వీరికి 987/1000 వచ్చాయి. బైపీసీలో తల్లపురెడ్డి స్నేహ రెడ్డి 9 73 మార్కులు సాధించి కాలేజీ ప్రథమ స్థానములో నిలిశారు 974 సీఇసీ గ్రూప్ నందు నందిని 931 టౌన్ సెకండ్ ఎస్ వెంకట పద్మ 931మార్కులు సాధించారు. మంచి ఫలితాలు, సాధించడానికి కృషి చేసిన అధ్యాపక సిబ్బందిని, విద్యార్థుల తల్లిదండ్రులను, కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, డైరెక్టర్ వి.కృష్ణంరాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నరసింహారావులు అభినందించారు.

## టిడిపి యువ నాయకులు పెమ్మని రాజు గుండెపోటుతో మృతి


### నివాళులర్పించిన రాష్ట్ర పర్యాటకశాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని





పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని మాదిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు పెమ్మని రాజు శనివారం గుండెపోటుతో మృతి చెందారు. తెలుగుదేశం పార్టీలో కీలకమైన నాయకుడిగా మంచి గుర్తింపు పొందారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ విజయానికి కష్టపడి పని చేశారు. అందరితో కలిసి మెలిసి ఎంతో ఆప్యాయంగా పలకరించేపెమ్మని రాజు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజు మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మాదిరెడ్డిపాలెం గ్రామానికి చేరుకొని రాజు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. నివాళులర్పించిన వారిలో టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పొల్లనరసింహారావు యాదవ్ ఉన్నారు.

## అమెరికా పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన ఎమ్మెల్యే కందులకు ఘన స్వాగతం పలికిన కామసాని



పొదిలి, మేజర్‌న్యూస్: అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకొని స్వదేశానికి వచ్చిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డికి హైదరాబాద్ విమానాశ్రయంలో శనివారం రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి శాలువాలు కప్పి, బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కామసాని రామిరెడ్డి మార్కాపురం సభ్యులు కందుల నారాయణరెడ్డి ఆప్యాయంగా పలకరించి, అలింగణం చేసుకుని అమెరికా పర్యటన వివరాలను అడిగి తెలుసుకున్నారు



## ఇంటర్ ఫలితాల్లో శ్రీ ప్రతిభ విద్యార్థులు ప్రభంజనం

ఒంగోలు, మేజర్‌న్యూస్:ఇంటర్ ఫలితాలలో శ్రీప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులతో హల్చల్ చేశారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ భాగంలో గోట్ల శృతి, చిమ్మిరి స్నేహ 990 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. అలాగే కుమ్మర వెంకట కళ్యాణ్ రామ్ 989 మార్కులు, తుమ్మలూరు మౌనిక, శెట్టి పూజిత లు 988మార్కులు, చిన్నపరెడ్డి వెంకట త్రిష, అద్దంకి వంశీ, కుర్ర వెంకట మహాలక్ష్మి లు 987 మార్కులు, పోతు విష్ణు, అట్లా వెంకట ప్రసాద్, మల్లెల తులసీలు 986 మార్కులు, వెంకట నాగ సాయి యశోవర్ధన్, కంట జస్వంత్‌లు 985 మార్కులు సాధించారు. అలాగే సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో వెలుగు హాసిని వెయ్యి మార్కులు కాను 987 మార్కులు, దొండపాటి స్నేహ రెడ్డి 981 మార్కులు సాధించారు. అలాగే ఎంపీసీ జూనియర్ ఇంటర్ విభాగంలో ఆరే సాయి ధీరజ్, మాకినేని మనోజ్, షేక్ అస్రుద్దీన్ 470 మార్కులు గాను 465 మార్కులు, కాలువ పూర్ణచంద్ర, బండారు గోపీచంద్, చల్ల శ్రావ్య, తాళ్లూరి రమ్య, ఆంధ్ర దీపికలు 464 మార్కులను సాధించారు. అలాగే బైపిసి భాగంలో దేవండ్ల పూజిత 470మార్కులుగాను 433మార్కులు, దాసరి వైశాలి 430మార్కులు, పిన్నిక సంతోషిని 429మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లుని జయప్రకాష్ నారాయణ అభినందించారు.

## సంచలనాలకు చిరునామా వివేకానంద జూనియర్ కాలేజీ



పొదిలి, మేజర్‌న్యూస్: శనివారం ప్రకటించిన ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎదురులేని,తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని ఇంటర్మీడియేట్ విద్యారంగంలో మాకు మేమే సాటి మాకెవ్వరూ లేరు పోటీ అని నిరూపించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో షేక్ రబ్బానీ ,ముస్కాన్‌లు 988/1000 మార్కులు సాధించి స్టేట్ 4వ ర్యాంక్ ను సాధించారు. బైపిసిలో 988/1000 మార్కులు సాధించి రాగి మధురాగిని స్టేట్ 4వ ర్యాంక్ ను సొంతం చేసుకున్నారు. ఇవేకాక 982, 979, 976 ,967, 966,961ఇలా..వరుసగా మార్కులలో అగ్రగామీగా నిలిచారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో బొప్పరాజు నందిని 460/470 మార్కులు సాధించి స్టేట్ 6వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. బైపిసిలో కొమ్ముల అక్ష 432/440 కి సాధించి స్టేట్ 4వ ర్యాంక్ సొంతం చేసుకున్నారు. బైపిసిలో బుష్రా 430/440కి సాధించి స్టేట్ 6వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు,గౌరవాధ్యక్షుడు పోలు శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాళ్ళు కుమార్, బోనం శ్రీనివాసరెడ్డి ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది వారి తల్లిదండ్రులు కేక్‌కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఇంటర్ ఫలితాల్లో ఎస్ఎస్ఎన్ విద్యార్థులు సత్తా

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఇంటర్మీడియట్ 2025 పరీక్ష ఫలితాలలో ఒంగోలు మంగమూరు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో తమ హవా కొనసాగించినట్లు ఎస్ఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్ ఎల్లటూరి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఎన్ సవిని, పి. జోషితలు 470 మార్కులు గాను 465 సాధించి తమ సత్తా చాటారన్నారు. 464 మార్కులు నలుగురు విద్యార్థులు, 463 మార్కులను ఇద్దరు విద్యార్థులు, 462 మార్కులను ఇద్దరు విద్యార్థులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వై. శివానందరెడ్డి మాట్లాడుతూ 460కి పైగా మార్కులను 12 మంది విద్యార్థులు, 455కు పైగా మార్కులను 19 మంది విద్యార్థులు, 400 పైగా మార్కులను 75 మంది విద్యార్థులు సాధించాలన్నారు. 175 మంది విద్యార్థులకు గాను 75 మంది విద్యార్థులు 400 పైగా మార్కులను సాధించటం తమ విద్యా ప్రమాణాలను తెలియజేస్తుందన్నారు. 90 శాతానికి పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థ ఎస్ఎస్ఎన్ అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎల్లటూరి రామకృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ వై. శివానందరెడ్డి, డీన్ ఎం. జమర్ధన రెడ్డి అధ్యాపక బృందం అభినందించారు.

## వక్ఫ్ చట్ట సవరణలను ఉపసంహరించాలి

### - సిపిఐ ఒంగోలు నగర సమితి డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వక్ఫ్ చట్ట సవరణలను ఉపసంహరించాలి సిపిఐ ఒంగోలు నగర సమితి డిమాండ్ వక్ఫ్ చట్టానికి చేసిన 14 సవరణలను వెంటనే ఉపసంహరించాలని ముస్లిం మైనారిటీల పట్ల కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను విడనాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు డిమాండ్ చేశారు. యూపీఏ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గత 11 సంవత్సరాలుగా ముస్లిం మైనారిటీ వర్గాన్ని తీవ్ర ఇబ్బందులు పెట్టుతూ వారిని శత్రువులుగా భావిస్తూ వారిపట్ల కేంద్ర ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని వారి ఆస్తులను ప్రభుత్వ కైవసం చేసుకోవడానికి మోడీ ప్రభుత్వం అమానుషంగా చట్ట సవరణలు చేసిందని సిపిఐ నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు విమర్శించారు. సిపిఐ సీనియర్ నాయకులు సర్దార్ చట్టానికి సంబంధించి చేసిన సవరణలను విశదీకరించారు. ఈ ధర్నాలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, కేంద్ర ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలకు టీడీపీ, వైస్సార్ పార్టీలు వంతపాడటం దుర్మార్గమన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు మాజీ నగర కార్యదర్శి ప్రకాశం మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ మైనారిటీలకు, బీసీ, ఎస్సీ, ఎస్టీలకుఅండగానిలుస్తుందన్నారు. రైతు సంఘా కార్యదర్శి రెడ్డి ముస్లిమ్స్ అందరూ ఐక్యంగా ఉండి కేంద్రప్రభుత్వం పైపోరాడాలని మీపోరాటానికి సిపిఐ మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ధర్నాలో కారుమూడి నాగేశ్వరరావుగారు, లక్ష్మయ్య, పోలేరయ్య, ఏవై రెడ్డి, శ్రీనివాసులు, ముస్లిం మహిళలు మత పెద్దలు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

### - సిపిఐ, ఎంపీజే డిమాండ్ -




మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: దేశంలో కోట్లాది మంది ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్స్ బోర్డు సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఐ, ఇన్సాఫ్, ఎంపీజే పార్టీలు శనివారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం మొదటి నుండి ముస్లింలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ వస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే నేడు వక్స్ బోర్డు సవరణ బిల్లు చేసి, వారి ఆస్తులను కాజేందుకు మోడీ సర్కారు కుట్రపన్నిందని నాసరయ్య విమర్శించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కె ఖాసిం మాట్లాడుతూ వక్స్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ మోదీ ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమని విమర్శించారు. ఎంపీజే రాష్ట్రశాఖ అధ్యక్షులు ఎస్.కె.అబ్దుల్‌రజాక్ మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను అమలుపరచడంలో మోడీ ప్రభుత్వం ముందు ఉంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, పార్టీ నాయకులు దుప్పట్ల కాశయ్య, శేఖర్, ఎంపిజే నాయకులు ఎస్.కె రసూల్, మదీనా మసీదు ముత్తవల్లి షేక్ కరీముల్లా, గఫూర్, సీఎం ఖాసీం, ఎర్ర కాసింలు పాల్గొన్నారు.

## 5వ రోజు కొనసాగిన పోషణ్ పక్వాడ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: "పోషణ్ పక్వాడ" 5వ రోజు కార్యక్రమం మద్దిపాడు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని సీడీపీవో పి. ఆర్.ఇవాంజెలిన్ ఆధ్వర్యంలో చీమకుర్తి మండలం లోని బండ్లమూడి సెక్టార్ మంచికలపాడు సచివాలయం పరిధిలోని చీమలమర్రి గ్రామంలో శనివారం "పోషణ్ పక్వాడ" కార్యక్రమం జరిగింది. ఇంటి విషయాల్లో పురుషుల యొక్క పాత్ర తల్లులకు ఇంటి పనుల్లో సహాయం చేయడం అనే కార్యక్రమం తల్లి సంరక్షణ మరియు పోషకాహారాన్ని అందించడంలో తోడ్పడడం గురించి పురుషులతో సమావేశాలు ఏర్పాటుచేయడం కాంప్లిమెంటరీ ఫీడింగ్ ఆరు నెలల్లో సురక్షితమైన తగినంత మోతాదులో మరియు సముచితమైన కాంప్లిమెంటరీ ఆహారాలు పై అవగాహన కార్యకలాపాలు గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఆర్.పిచ్చమ్మ, కె.ప్రమీల, వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు అంగనవాడి ఆయాలు మరియు తల్లులు పాల్గొన్నారు